
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 సంచిక: 108 హైదరాబాద్ ఆదివారం 31 -12 - 2023 పేజీలు: 8 రూ.4/-








- జనవరి 22న అయోధ్యకు రాకండి
- దేశ వికాసానికి రామాలయమే స్ఫూర్తి
- రోడ్‌షో, ఎయిర్‌పోర్టు.. రైల్వేస్టేషన్ల ఆరంభం
- అనంతర బహిరంగ సభలో మోడీ

## ఇండ్లలోనే ఉండి దీపాలు వెలిగించండి

**తెలంగాణ వీణ/అయోధ్య:** వచ్చే నెల 22న ప్రజలు అయోధ్యకు దయచేసి రాకండి అని ప్రధాని నరేంద్ర మోడీ విజ్ఞప్తి చేశారు. అయోధ్యలో ఆరోజు ప్రాణ ప్రతిష్టాత్మక రీతిలో శ్రీరామాలయ ఆరంభం జరుగుతుంది. ఈ దశలో ప్రజల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రధాని శనివారం అయోధ్యలో భావోద్వేగపూరిత ప్రకటన వెలువరించారు. ప్రజలు రాముని పట్ల భక్తి ఆదరణ భావంతో ఇండ్లలోనే దీపాలు వెలిగించవచ్చు, అసంఖ్యాక కోటానుకోట్ల శ్రీ రామజ్యోతులు దేశమంతా విస్తరించుకుపోవచ్చు. దీపాలు వెలిగించండి, మీ మీ ప్రాంతాల నుంచే మది నిండిన ఆనందోత్సహాలను వెల్లివిరిసేలా చేయండి. రామభక్తులుగా మనమంతా శ్రీరాముడికి ఎటువంటి అసౌకర్యం కల్గించవద్దు.దూర ప్రాంతాల వారు ఇక్కడికి వచ్చి ఈ ప్రతిష్టాపన ఘట్టాన్నితిలకించాలనే తపనతో ఉండటం సహజమే. అయితే జనవరి 23వ తేదీ ఘట్టానికి తరలిరావల్సిన అవసరం లేదు. దీని వల్ల తలెత్తే సమస్యలను అర్థం చేసుకోండి. జనవరి 23 నుంచి ఇక శాశ్వతంగా అజరామరంగా ఎప్పుడైనా అయోధ్యకు ఎవరైనా తరలిరావచ్చు. రామమందిరం ఇక్కడ సర్వదా ఉంటుంది. భక్తుల సందర్శనకు సిద్ధంగా ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకోవాలని మోడీ కోరారు. ప్రపంచమంతా జనవరి 22 వ తేదీన జరిగే చారిత్రక రామ ప్రతిష్టకోసం నిరీక్షిస్తోంది. ఈ విషయం మీకు తెలుసు నాకు తెలుసు. దేశ ప్రగతి (వికాస్), వారసత్వం (విరాసత్) కలియగలిసి దేశం ముందుకు సాగుతుందని, రామాలయ ఆరంభ దశ మరింత స్ఫూర్తిదాయకం అవుతుందన్నారు.దియా జలావో, ప్రతి ఇంటా దివాలీ మనావో అని ప్రధాని పిలుపు నిచ్చారు. పాపం రామ్‌లల్లా ఇక్కడ మొన్నమొన్నటివరకూ గుడారంలో నివసించాల్సి వచ్చింది. ఇప్పుడు ఆయన ఇక్కడ ఫక్కా నివాసం ఏర్పర్చుకున్నట్లు అయిందని తెలిపారు. ఇదే దశలో దేశంలోని నాలుగుకోట్ల మంది పేదలకు కూడా నివాసయోగ్య గృహాలు పొందారని ప్రధాని తెలిపారు. జనవరిలో రామాలయ ప్రారంభం నేపథ్యంలో అయోధ్యలో పునర్నిర్మిత ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్‌ల ప్రారంభం తరువాత ఏర్పాటు అయిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇప్పటికే అయోధ్య రామాలయం చూడటానికి జనం ఇక్కడికి తరలిరావడానికి సిద్ధం అయ్యారు. ప్రత్యేకించి ప్రతిష్టరోజున లక్షలాది మంది తరలివచ్చే అవకాశం ఉంది.

వివరాలు 2లో



రేషన్ కార్డు లేకపోయినా

## ఆరు గ్యారెంటీలకు అర్హులే....

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఆరు గ్యారెంటీల విషయంలో కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకొంంది. రేషన్ కార్డు లేకపోయినా ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు సూచిస్తున్నారు. పదేళ్లుగా కొత్త కార్డులు జారీ చేయలేదు. దీంతో చాలామందికి రేషన్ కార్డులు లేవు. ఈ క్రమంలో వైద్య శాఖ డైరెక్టర్, ఉమ్మడి నల్గొండ జిల్లా నోడల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్... ప్రజలకు కీలక సూచన చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లేని వారి అనుమానాలు తీర్చే ప్రయత్నం చేశారు. రేషన్ కార్డులు లేకపోయినా ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేశారు. కొత్తగా పెళ్లైన వారు కార్డులు లేవని ఆందోళన చెందవద్దన్నారు. అందరితోపాటు వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలనలో అధికారులు అందుబాటులో లేని పక్షంలో మరుసటి రోజు పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందికి దరఖాస్తులు అందించాలని సూచించారు. వారి నుంచి దరఖాస్తు ఇచ్చినట్లుగా రసీదు తీసుకోవాలన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ... జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన ఉంటుందన్నారు. దరఖాస్తులను ప్రభుత్వమే ఉచితంగా ఇస్తోందని... ఎవరు కూడా డబ్బులు పెట్టి కొనుగోలు చేయవద్దని సూచించారు.




## ప్రజల కష్టార్జితాన్ని దుర్వినియోగం చేస్తున్నారు: రాహుల్ గాంధీ

గత పాలకులు విద్యుత్ రంగాన్ని

## భ్రష్టు పట్టించారు



- నష్టాల్లో నుంచి గట్టెక్కించేందుకు కృషి
- ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతో ప్రణాళికా బద్ధంగా ముందుచూపుతో అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా మణుగూరు జూనియర్ కళాశాలకు చేరుకున్న ఆయన బిటిపిఎస్ విద్యుత్ ప్లాంటును సందర్శించి పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులు పరిశీలిస్తూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే గత ప్రభుత్వం చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా శ్వేతపత్రం విడుదల చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు, బకాయిలతో విద్యుత్ రంగం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయినట్లు చెప్పారు. మనిషి మనుగడకు విద్యుత్తో విడదీయరాని సంబంధం ఏర్పడిందని లోతుగా అధ్యయనం చేస్తూ సమస్యలను అధిగమించి సమాజానికి మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ పౌర సమాజ లక్ష్యాలను సాధించడానికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నామని చెప్పారు. పర్యావరణ సమస్య రాకుండా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాల్సి ఉండగా సబ్ క్రిటికల్ సాంకేతికతను వినియోగించడం వల్ల రా మెటీరియల్ ధరలు పెరగడంతో పాటు పర్యావరణ సమస్యలతో భారం పడినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో జరిగిన అంకెలు సంఖ్యల సమాచారం చాలా ఆందోళన కరంగా ఉన్నట్లు చెప్పారు. మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని లెక్కలు చూస్తుంటే చాలా ఆందోళనకరంగా ఆశ్చర్యంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి 7259 కోట్లు రూపాయలు మాత్రమే బకాయిలున్నాయని చెప్పారు. కేవలం తొమ్మిదిన్నర సంవతపరాల్లో విద్యుత్ రంగం 81516 కోట్లు రూపాయలు అప్పులు చేశారని చెప్పారు. యాదాద్రి భద్రాద్రి

వివరాలు 2లో

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

- ములుగు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా...
- పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు మండలం బండారు పల్లి గ్రామం గిరిజన భవన్ లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి విజయవంతం చేసే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి జరిగే విధంగా క్షేత్ర, మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని,

వివరాలు 2లో

## ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో చాలా సందేహాలు ఉన్నాయి : ఎమ్మెల్సీ కవిత..



**తెలంగాణ వీణ/హనుమకొండ ప్రతినిధి:** ఆరు గ్యారెంటీల విషయంలో ప్రజల్లో చాలా సందేహాలు ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు.హనుమకొండ జిల్లాలో ఆమె మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.లి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. మేడారం జాతరకు జాతీయ హెూదా ఇవ్వాలని గతంలో కేంద్రానికి నివేదించామన్నారు.ఆరు గ్యారంటీల విషయంలో ప్రజల్లో చాలా సందేహాలు ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.లి అమలు కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ప్రజలకు పెన్షన్లు, రైతు బంధు ఇంకా రాలేదని మండపడ్డారు.1 తర్వాత అయినా ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ అధికారంలోకి రాలేదని బీఆర్ఎస్ కార్యకర్తలు నిరాశ పడొద్దని సముదాయించారు.

## ఇండ్లలోనే ఉండి దీపాలు వెలిగించండి

(మొదటి పేజీ తరువాయి)

దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రధాని మోడీ ప్రజలకు తరలిరాకండి, స్మరించుకోండని పిలుపు నిచ్చారు.దేశ ప్రజలందరికీ ఇప్పుడు తాను చేతులెత్తి ప్రార్థించేది ఒక్కటే జనవరి 22న ఇక్కడికి రావద్దనేదే అని తెలిపారు. పూర్తి స్థాయి అధునాతన హంగులతో నిర్మించిన ఇక్కడి రైల్వే స్టేషన్ అయోధ్య జంక్షన్ పేరును ఇప్పుడు అయోధ్య ఛార్‌దామ్ జంక్షన్ అని, ఇక్కడి ఎయిర్‌పోర్టు పేరును మహర్షి వాల్మీకి విమానాశ్రయం అని కొత్త పేర్లకు మార్చారు. అయోధ్యలో అంతకు ముందు జరిగిన రోడ్‌షోలో కూడా ప్రధాని ఉత్సాహంగా పాల్గొన్నారు. అయోధ్య ప్రజలకు తన ప్రత్యేక ధన్యవాదాలని, తమ ప్రాంతపు విశ్వవ్యాప్త రాముడు మరింత వైభవంగా కొలువుదీరిన ఘట్టానికి ఇక్కడి వారు ఆతిధ్యం ఇవ్వడం వారికి ఎనలేని ఆనందం కల్గిస్తుందని తెలిపారు. ఈ దశలో ఇక్కడి సరయూ నది సాక్షిగా మనమంతా ప్రతిన వహించాల్సిన విషయాలు అనేకం ఉన్నాయని వివరించారు. అయోధ్యను స్వచ్ఛం శుభ్రతల నగరంగా మల్చుకుందాం, అయోధ్య మునుపటి ప్రతిష్ట మరింత ఇనుమడిస్తోంది.ఇక్కడికి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి సరికొత్త దారులు ఏర్పడుతున్నాయి. పర్యాటకులు, యాత్రికులు, భక్తులు ఇక్కడికి వచ్చి విశేషానుభూతులను సంతరించుకుని వెళ్లేలా చేసే దిశలో అయోధ్యపౌరులు అంతా ప్రతి ఒక్కరుగా సహకరించాలి. ఈ బాధ్యతను అంతా తీసుకోవాలి. జనవరి 14 నుంచి 22 వరకూ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పుణ్యక్షేత్రాలు,దేవస్థాన సముదాయాల పరిశుభ్రతను ఓ ఉద్యమంగా చేపట్టాల్సి ఉందని కోరారు. అయోధ్యలో జరిగిన బహిరంగ సభలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్, కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, జనరల్ వికె సింగ్, పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. స్థానిక వినూత్న మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం అయోధ్య ధామ్ ప్రాంగణంలో జరిగిన జనసభలో ప్రధాని మాట్లాడారు.

## గత పాలకులు విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారు

(మొదటి పేజీ తరువాయి)

పవర్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని అప్పులు తెచ్చారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు 28842 కోట్లు వెరసి మొత్తం 1,10,358 కోట్లు అప్పులున్నట్లు చెప్పారు. 24 గంటలు నిరంతరా యంగా విద్యుత్ ఇచ్చామని చెప్పిన లెక్కలు చూస్తుంటే భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టారని చెప్పారు. విద్యుత్ కొనుగోలు కోసం 30406 కోట్లు రూపాయలు వెచ్చించారని, అలాగే సింగరేణికి కట్టాల్సిన విద్యుత్ బకాయిలు 19431 కోట్లు, జెన్కోకు 9743 కోట్లు, మొత్తం విద్యుత్ కొనుగోలు బకాయిలు 59580 ఉన్నట్లు చెప్పారు. పీకల్లోతు అప్పుల్లో మునిగిన రాష్ట్రాన్ని తిరిగి ట్రాక్మీద పెట్టాలంటే లోతుగా అధ్యయనం చేస్తూ ఉన్న సమస్యలను అధిగమిస్తూ ముందుకు పోతూ సమాజానికి మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసం, వనరులను ప్రజలు అభివృద్ధికి వినియోగ ంచడానికి మనందరం కల్సి కట్టుగా ప్రణాళికా బద్ధంగా చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతకు ముందు విద్యుత్ ప్లాంటు యొక్క నిర్వహణతీరును పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. విద్యుత్ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలి ముర్తుజా రిజ్వి, ఉప ముఖ్యమ ంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి క్రిష్ణభాస్కర్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసన సభ్యులు డాక్టర్ రాంచందర్నాయక్, మాజీ శాసన సభ్యులు పోదెం వీరయ్య, సిఈలు పప్పుల రత్నాకర్, బిచ్చయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని ఆదేశించారు. ఈ నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బాలికలు, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని లాంచనంగా ప్రారంభించడంతో పాటు 5 లక్షల రూపాయలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6, 2024 వరకు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఇందుకుగాను పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లాలో ప్రజల స్థితిగ తులకు అనుగుణంగా సర్వతో ముఖాభివృద్ధి కొరకు కృషి చేయా లని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మనం చేసే కృషితో ప్రజల గుండెల్లో ఉండిపోతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐటిడిఎ పిఓ అంకిత్ గారితో పాటు జిల్లా అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధి లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా,బ్లాక్ మండల,గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కష్టార్జితాన్ని దుర్వినియోగం చేస్తున్నారు: రాహుల్ గాంధీ

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శల వర్షం కురిపించారు. పేదలు ప్రయాణించే భారతీయ రైల్వేలోని అన్ని తరగతుల చార్జీలు పెరిగిపోయాయని, వృద్ధులకు అందచే చార్జీల రాయితీని కూడా ప్రభుత్వం ఉపసంహరించిందని రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్లాట్‌ఫాం టికెట్ ధరలను పెంచేశారని, ప్రైవేటీకరణకు తలుపులు తెరిచారని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి పిండిన ఈ డబ్బు సెల్ఫీ స్టాండ్ కోసమా? సభారతదేశ ప్రజలు ఏం కోరుకుంటున్నారు? చవకగా గ్యాస్ సిలిండర్లు..సులభతర రైలు ప్రయాణమా? లేక షహెన్షా(రాజు) విగ్రహంతో సెల్ఫీనా? అంటూ రాహుల్ మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాగా..రైల్వే స్టేషన్లలో సెల్ఫీలు బూత్‌లు ఏర్పాటు చేసి అందులో మోడీ ఫోటోలతో సెల్ఫీలు దిగడం ప్రజాధనం దుర్వినియోగం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన నేపథ్యంలో రాహుల్ నుంచి నేడు ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ప్రతిపక్ష రాష్ట్రాలు ఒకపక్క ఉపాధి హామీ పథకం నిధుల కోసం ఎదురుచూస్తుంటే మరోపక్క కేంద్రం ఈ విధంగా ప్రజాధనాన్ని దుర్వినయోగం చేస్తోందని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ రైల్వే పరిధిలో రైల్వే స్టేషన్లలో ఏర్పాటుచేసిన తాత్కాలిక, శాశ్వత సెల్ఫీ బూత్‌ల జాబితాను సమాచార హక్కు చట్టం కింద ఖర్గే సేకరించారు. ఆ రైల్వే స్టేషన్ల జాబితాను కూడా ఆయన బయటపెట్టారు.

# వరంగల్ ఎంపి బరిలో మంద కృష్ణ మాదిగ

**- సమాలోచనలు చేస్తున్న కమలనాథులు**

**- ఆయనతో పార్టీకి మరింత బలం పెరిగే అవకాశం**

**- ఇటీవల అమిత్‌షా పర్యటనలో చర్చించినట్లు సమాచారం**

**- మూడోసారి కేంద్రంలో కొలువుదీరిన తరువాత ఎస్సీవర్గీకరణ చేస్తాం**

**- దళితులకు రాజకీయ దారులు బిజెపి చూపిస్తుందని పార్టీ సీనియర్ల వెల్లడి**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించేందుకు కమలనాథులు కుస్తీ పడుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఎంపి సీట్లపై ఫోకస్ పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఊహించని విధంగా 4 ఎంపి సీట్లు గెలిపించారు. ఈసారి కూడా ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తారని బిజెపి పెద్దలు అంచనా వేస్తూ రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బిసి సిఎం, ఎస్సీ వర్గీకరణ అంశాలపై ప్రచారం చేపడితే 8 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించడంతో పాటు మరో 10 స్థానాల్లో అభ్యర్థులు రెండవ స్థానంలో నిలిచారు. దీంతో మరోసారి దళిత, బహుజనుల రాజ్యాధికారమే అంశాలతో ప్రజల వద్దకు వెళ్లేందుకు బిజెపి సిద్ధమైతున్నట్లు తెలిసింది.అందుకోసం ఈసారి ఏకంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ప్రజా ఉద్యమాల నేత మంద కృష్ణ మాదిగను ఎన్నికల క్షేత్రంలోకి దించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నారు. ఆయన సొంత జిల్లా వరంగల్ నుండి ఎంపి అభ్యర్థిగా నిలబెడితే ఆ సామాజిక వర్గం ఓట్లు పెద్ద సంఖ్యలో పడవచ్చని భావిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పలు జిల్లాలో ప్రచారం చేసి బిజెపితో మాదిగలకు న్యాయం జరుగుతుందని, ఈసారి తమ ఓట్లు కమలం పార్టీ వేయాలని అనుచరులు, సామాజిక వర్గం పెద్దలకు సూచించారు. దీంతో పలు ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో బిజెపి అభ్యర్థులకు ఆశించిన స్థాయిలో ఓట్లు వచ్చాయి. దీంతో ఈసారి ఉద్యమనేత మంద కృష్ణను బరిలోకి దించితే పార్లమెంటు ఎన్నికల్లో గట్టెక్కుతామని, ఆయన విజయం సాధిస్తే వచ్చే సర్కార్‌లో వర్గీకరణ బిల్లు పెట్టి వారి కోరిక నేరవేరుతామని ఆపార్టీ పెద్దలు చెబుతున్నారు. ఎస్సీ రిజర్వేషన్ నియోకవర్గాల్లో ఆయన సూచించిన వారికే టికెట్లు కూడా ఇస్తామని పేర్కొంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాదిగ యుద్ధభేరి సభకు వచ్చిన జనం చూసి హస్తిన బిజెపి పెద్దలు కంగుతిన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో జనాలను తరలించడం అషామాషి విషయం కాదని, మందకృష్ణ మన వెంట ఉంటే తెలంగాణలో పార్టీ పుంజుకునే అవకాశం ఉందని డిల్లీ నేతలు పలు సందర్భాల్లో పేర్కొన్నారు. పార్లమెంటు పోరులో ఎస్సీల ఓట్లు గంపగుత్తగా పడే విధంగా కమలం పెద్దలు తమకు వచ్చిన రాజకీయ విద్యలు ప్రదర్శించేందుకు ఎత్తులు వేస్తున్నారు. ఇటీవల కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా రాష్ట్ర పర్యటనకు వచ్చి కొంగర కలాన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి గతంలో గెలిచిన నాలుగు పార్లమెంటు స్థానాల్లో సిట్టింగ్‌లు పోటీ చేస్తారని, మిగతా నియోజకవర్గాల్లో అభ్యర్థుల బలబలాలపై సర్వే చేసి టికెట్లు ఇస్తామని ప్రకటించారు. దీంతో పలు స్థానాల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. వరంగల్ ఎంపి అభ్యర్థిగా తమ పేర్లు పరిశీలించాలని ఆపార్టీ సీనియర్ నేత చింతా సాంబమూర్తి, మాజీ ఐపిఎస్ అధికారి కృష్ణప్రసాద్‌కు కోరుతున్నారు. ఈసారి అభ్యర్థులు ఫిబ్రవరిలో ప్రకటించే అవకాశముందని, ప్రధాని మోడీ దేశ ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తామని ఆపార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు పేర్కొంటున్నారు.

# ప్రజా సమస్యలపై సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఎం నేతలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఎం రేవంత్ రెడ్డికి సిపిఎం నేతలు వినతిపత్రం అందజేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నేతృత్వంలో మాజీ ఎంఎల్‌సి చెరుపల్లి సీతారాములు , మాజీ ఎంఎల్‌ఏ జూలకంటి , రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య నేతృత్వంలో వారు సిఎంకు వినతిపత్రం అందజేశారూ.ఆరు గ్యారెంటీలను అమలుచేసే ప్రక్రియ ప్రారంభించడం ఆహ్వానించదగిన విషయమని, మిగిలిన వాగ్దానాల అమలుకు కూడా పూనుకుంటారని ఆశిస్తున్నామన్నారు. అర్హులైన పేదలందరికీ 120గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి రు.5 లక్షలు ఇవ్వాలని, ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, సాగునీ టి ప్రాజెక్టులను ప్రాధాన్యతాక్రమంలో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, ఖాళీ పోస్టులలో నియామకాలు చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అందరికీ వైద్యం అందేలా హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.

# తెలుగు సమాజానికి ఆటా సేవలు ఆమోఘం

**- విదేశాల్లో స్థిరపడి జన్మభూమి రుణం తీర్చుకోవడం అభినందనీయం**

**- రవీంద్రభారతిలో జరిగిన ఆటా సభలో మాజీ మంత్రి హరీష్ రావు**

**- మెట్రోలో ఎల్బీనగర్ నుంచి లక్డీకాపూల్ వరకు ప్రయాణం**

**- ప్రయాణికులతో సరదాగా ముచ్చటించిన హరీష్ రావు**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఆటా సంస్థ తెలుగు సమాజానికి, సంస్కృతికి అపూరూప సేవలు అందిస్తోందని, విదేశాల్లో స్థిరపడిన మన తెలుగు ప్రజలు తమ మూలాలను మర్చిపోకుండా జన్మభూమి రుణం తీర్చుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. రవీంద్రభారతిలో అమెరికల్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అని రాయప్రోలు సుబ్బారావు ఇచ్చిన పిలుపును మన తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారని, అమెరికాలోని 10 లక్షల మంది తెలుగు ప్రజలు తమ సంప్రదాయాలను, కళలు మర్చిపోకుండా కొనసాగించడం అభినందనీయమన్నారు. అంతే కాకుండా వేల మైళ్ల దూరంలో ఉన్న సాటి తెలుగు ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.33 ఏళ్ళుగా ఆటా సంస్థ తెలుగు సంస్కృతికి, సాహిత్యానికి సేవ చేయడం ఒక ఎత్తు, ప్రజా సంక్షేమానికి పాటుపడడం మరో ఎత్తు, ఆటా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల10 నుంచి 30వ తేదీ వరకు 20 రోజుల పాటు ఆటా వేడకల్లో భాగంగా ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించిందన్నారు. బిజినెస్, ఎడ్యుకేషన్ సెమినార్లు, విద్యార్థులకు వీసాలపై అవగాహన, స్కాలర్ షిప్పులు, స్కూళ్లలో కంప్యూటర్లు, డిజిటల్ సామగ్రి, పేదలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. మారుమూల అచ్చంపేట నల్లమల అడవుల్లోని చెంచు ప్రజలకు దుప్పట్లు, దుస్తులు అందించి పెద్ద మనసు చాటుకున్నఅందరికీ అభినందలు తెలిపారు.ఎక్కడి అమెరికా, ఎక్కడి అచ్చంపేట ఈ బంధాన్ని కలిపింది మన తెలుగు భాష, సంస్కృతి అన్నారు. వనపర్తి, సిద్ధిపేట, గజ్వేల్, బాచుపల్లి, తిరుపతి, వైజాగ్ ఎన్నో చోట్ల వాటర్ ప్లాంట్లు, ఆరోగ్య శిబిరాలు సొంత ఖర్చులో నిర్వహించడం తెలుగు నేలపై మీకున్న ప్రేమకు నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. రెండు మెట్లు పైకెక్కిన వాళ్లు తమకంటే కింద వాళ్లను, తమతో కలిసి జీవించినవాళ్లను ఆదుకోవడమే అసలైన ధర్మం. ప్రభుత్వ కార్యక్రమాలకు తోడుగా ఇలాంటి సంస్థలు కూడా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తెలంగాణకు పెట్టుబడులు రావడానికి ఆటా చేస్తున్న సేవలు ప్రశంసనీయం, బాసర ఐఐటీతో ఆటా కుదుర్చుకున్న ఎంఓయూ విద్యార్థుల భవిష్యత్తకు బంగారు బాట వేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా నటకిరీటీ రాజేంద్ర ప్రసాద్‌కు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రసాదం చేయడం అభినందనీయమని, రాజేంద్ర ప్రసాద్ అనే ఓ నటుడు మనకు లేకుంటే తెలుగు వెండితెరపై నవ్వులు ఇంతగా పూచేవి కావుని ఆయన తెలుగువారి చార్లీ చాప్లిన్‌ని పొగిడారు. హాస్యం మన జీవితంలో బరువును తగ్గిస్తుందని, ఆరోగ్యకర హాస్యం ఆలోచింపజేస్తుందన్నారు. రాజేంద్ర ప్రసాద్ హాస్యం ప్రత్యేకమైనది రేలంగి, రమణారెడ్డి, రాజబాబు ఎవరికి వాళ్లే గొప్పవాళ్లు కానీ వాళ్లు హీరోలు కాదు రాజేంద్ర ప్రసాద్ హీరో ఒక పాత్రలో హీరో షేడ్‌ను, కమెడిన్ షేడ్‌ను అద్భుతంగా పండిచడం ఆయనకే చెల్లిందన్నారు. మూవీ ఆర్టిస్ట్ అసోషియన్ అధ్యక్షుడిగా ఆయన తనతోటి ఆర్టిస్టుల సమస్యలను పరిష్కరించారని,ఆయనను ఆటా లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించడం సంతోషంగా ఉందని ఆయనకు ఆటా నిర్వాహకులకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేంద్ర ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వెంకటరమణరెడ్డి, నటుడు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మెట్రోరైల్ ప్రయాణించిన మాజీ మంత్రి హరీష్ రావు: నాగోల్‌లోని శిల్పారామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న హరీష్‌రావు అదే సమయంలో రవీంద్రభారతిలో నిర్వహించే ఆట కార్యక్రమానికి రావడానికి ఆలస్యం అవుతుండటంతో ఎల్బీనగర్ నుంచి లక్డీకాపూల్ వరకు మెట్రో రైలులో ప్రయాణించి సరదాగా పలువురు ప్రయాణికులతో ముచ్చటించారు.

# రాహుల్‌ను పిఎం చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యం....



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి, చేవెళ్ల , హైదరాబాద్ , సికింద్రాబాద్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమీక్షా సమావేశం శనివారం గాంధీ భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా శివసేనా రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలో యూత్ కాంగ్రెస్ గ్రామ స్థాయిలో పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ మీడియా, సోషల్ మీడియా విభాగం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న సిఎం రేవంత్‌రెడ్డి...

**- కెబిఆర్ పార్కు వద్ద అంబులెన్స్‌కు దారి ఇచ్చిన సిఎం కాన్వాయ్**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సిఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. తన కాన్వాయ్ మధ్యలో నుంచి అంబులెన్స్‌కు దారి ఇచ్చారు. శనివారం ముఖ్యమంత్రి తన నివాసం నుంచి సచివాలయానికి వెళ్లే క్రమంలో కెబిఆర్ పార్క్ వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో ఓ అంబులెన్స్ అటుగా వచ్చింది. ఇది గమనించిన సిఎం అంబులెనున్స్‌కు దారి ఇవ్వాలని అధికారులకు సూచించారు. దీంతో సిఎం కాన్వాయ్ అంబులెన్స్‌కు దారిచ్చింది. అటుగా వెళుతున్న కొందరు ఈ ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా తన కాన్వాయ్ కోసం ట్రాఫిక్‌ను ఆపొద్దంటూ సిఎం ఇదివరకే అధికారులను ఆదేశించారు. తాను బయలుదేరడానికి చాలా సేపటి ముందు నుంచే ట్రాఫిక్ నిలిపివేయొద్దని, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సీపీఐ నేత అశోక్



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా చేర్యాల జనగామ నియోజకవర్గం పరిధిలోని కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా బీసీ-కురుమ సామాజికవర్గానికి చెందిన తమకు అవకాశం కల్పించాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం మిత్రపక్షంగా సిపిఐ పార్టీ అధిష్టానం చేసిన సూచన మేరకు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడైన తాను జనగామ నియోజకవర్గం అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తాను ఎంతో కష్టపడి పనిచేశానని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందున ప్రభుత్వం నామినేటెడ్ పదవు లు చేపట్టడంతో హర్షించదగ్గ విషయమన్నారు. తాను చేర్యాల ప్రాంత బిడ్డగా రాజకీయ పరిస్థితులపై ఎంతో అవగాహన కలిగి ఉండి ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికై పాటుపడుతున్న తాను కురుమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మా గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి చర్మ న్ గా తనకు అవకాశం కల్పించి గొల్ల కురుమలకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట సీపీఐ డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, శేఖర్, మల్లేశం ఉన్నారు.

### భువనగిరి పార్లమెంట్ స్థానం

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కేటాయించాలి



**తెలంగాణ వీణ న్యూస్/సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా దూల్మిట్ట జనగామ ప్రాంత అభివృద్ధిపరుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, శాసనసభ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన, మొక్కవోని దీక్ష పట్టుదలతో, కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, నేనున్నానంటూ ప్రజల అవసరాల అభివృద్ధికై, నిరంతరాయంగా శ్రమిస్తున్న జిల్లా అధ్యక్షుడు జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి భువనగిరి పార్లమెంటు టికెట్ ఇవ్వాలని, దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దల మహేందర్ జనగామ దూల్మిట్ట ప్రజల తరఫున టీపిసిసి కి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాడుతూనే పార్టీకి పూర్వవైభవం తీసుకురావడంలో, జనగామ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తూనే, ఎన్నో ఆటంకాలు ఎదురైనా, గత అధికార పక్షంతో తలబడి నిలబడి ఉన్నాడు. నేడు అధికారంలోకి కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి ప్రజాభివృద్ధి కొరకు, కార్యక్రమాల్లో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకేల్లుతున్న మహా నాయకుడు. ప్రజలందరి చేత ప్రజాభివృద్ధిపరునిగా పేరుగాంచిన నాయకుడు. ఈ ప్రాంతాములో అవినీతి అంటే సహించని వ్యక్తి తాను, కాబట్టి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని భావిస్తూ, కోరుకుంటున్నాము.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి



**తెలంగాణ వీణ/మందమర్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కడారి జీవన్ కుమార్ సూచించారు. మండలంలోని అందుగుల పేట గ్రామంలో శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఐదు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ఎంపీడీవో శశికళ, డిప్యూటీ తహశీల్దార్, ఎంపీఓ లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ, పార్టీ గ్రామ అధ్యక్షుడు కాల్వ కుమార్, నాయకులు కొండపర్తి సందీప్, రేగుంట రాజయ్య, వేముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు మకరవిలక్కు దర్శనం.. తెరుచుకున్న ఆలయం



**తెలంగాణ వీణ/శబరిమల:** కేరళలోని శబరిమల అయ్యప్ప దేవాలయం శనివారం మకరవిలక్కు ఘట్టానికి స్వాముల కోసం తెరుచుకుంది. సాయంత్రం ఈ శుభ కాలాన్ని ఆలయ ప్రధాన పూజారి పిఎన్ మహేష్ నంబూత్రి ఆరంభించారు. అయ్యప్ప ఆలయ గర్భగుడిలో శాస్త్రోక్త సాంప్రదాయాలు మేళించుకుని తంత్రి పూజారి కందరరు మహేష్ మోహనరరు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇంతకు ముందటి 41 రోజుల మండల పూజాదికాల ఘట్టం రెండురోజుల క్రితం పరిసమాప్తం అయింది. దీనితో ఆలయాన్ని మూసి ఉంచారు. ఇప్పుడు రెండో ఘట్టం మకరవిలక్కుకు ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇక జనవరి 15వ తేదీన సంబంధిత పర్వదినం జరుగుతుంది. దీనికి ముందు జనవరి 13, 14 తేదీలలో కీలకమైన ప్రసాద శుద్ధ క్రియ, బింబ శుద్ధ క్రియలు జరుగుతాయని దేవస్థాన మండలి (టిడిబి) ప్రకటన వెలువరించింది.

# హద్దులు మీరి ప్రవర్తించవద్దు

### - మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి



**తెలంగాణ వీణ/మందమర్రి:** నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల నడుమ నిర్వహించుకోవాలని, హద్దులు మీరి ప్రవర్తించవద్దని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేందర్ రెడ్డి సూచించారు. డిసెంబర్ 31 రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన భద్రత, ప్రమాద, నష్ట నివారణ చర్యలను శనివారం ప్రకటనలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మందమర్రి సర్కిల్ పరిధిలోని పట్టణాల్లో, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, రాత్రిపూట బయట తిరిగి అవస్థలు పడవద్దని సూచించారు. ఎవరన్నా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి, కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని, అదేవిధంగా హెల్మెట్ లేకుండా సైతం వాహనాలు నడుపరాదని సూచించారు. మైనర్ యువకులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, మైనర్ యువకులకు వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వరాదని, పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక శబ్దాలు చేస్తూ, అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదని, అది ప్రాణాలకే ప్రమాదమని సూచించారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదన్నారు. రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం చేయరాదని, డిజే లు సైతం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లయితే వాటిని సీజ్ చేసి, చట్టపరమైన చర్య తీసుకుంటామన్నారు. ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వారు పక్కవారికి ఇబ్బంది కలిగించకూడదని తెలిపారు. రాత్రి సమయంలో త్రిపుల్ రైడింగ్, వాహనాల సైలెన్సర్ లను తీసివేసి, వాహనాలు నడుపుతూ, శబ్ద కాలుష్యం చేస్తూ, ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. రాత్రి ఒంటిగంట తర్వాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించి, ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాల్సిందిగా కోరారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఒప్పంద అంశాలను అమలు చేయించండి

### - ఎస్సీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్



**తెలంగాణ వీణ/మందమర్రి:** సింగరేణి వ్యాప్తంగా గత సంవత్సరం సెప్టెంబర్ లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా యాజమాన్యం కార్మికుల 12 డిమాండ్లను ఒప్పుకొని, ఒప్పందం చేయడం జరిగిందని, ఒప్పందం అంశాలను అమలు చేయించాలా చూడాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ కోరారు. శనివారం శ్రీరాంపూర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్టియుసి గెలవడం జరిగిందని, గెలిచిన సంఘాలకు యూనియన్ తరపున శు భాకాంక్షలు తెలిపారు. గెలిచిన ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు కాంట్రాక్ట్ కార్మికుల బాగోగులు పట్టించుకోవాలని కోరారు. సింగరేణి యాజమాన్యంతో చేసుకున్న సమ్మె ఒప్పందాలలో కొన్ని ఇంకా అమలు కాలేదని, ముఖ్యంగా బోనస్ 20శాతానికి పెంచుతామని ఒప్పందం జరిగినప్పటికి దానిని అమలు చేయలేదన్నారు. కార్మికుల కుటుంబ సభ్యులందరికీ వైద్య సదుపాయం కల్పిస్తామని హామీపై సైతం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. పని ఆధారంగా అన్ స్కిల్డ్ నుండి సెమిస్కిల్డ్, సెమిస్కిల్డ్ నుండి స్కిల్డ్ వేతనాలు ఇవ్వాల్సి ఉన్న, వాటిని ఇవ్వకుండా తక్కువ వేతనంతో కార్మికులు పనిచేయిస్తున్నారు. అదేవిధంగా జెబిసిసిఐ లో కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని ఒప్పందం చేసిన అమలు చేయడం లేదని పండుగ సెలవులు, అర్జీత సెలవులు, ఇతర సౌకర్యాలు ఏమి సింగరేణిలో కల్పించడం లేదన్నారు. దీంతో కాంట్రాక్ట్ కార్మికులకు అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్ట్ కార్మికుల ఒప్పంద అంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయించి, కార్మికులకు భరోసాగా నిలవాలని, వారికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేశ్వరి, స్వరూప, శారదా, లక్ష్మి, నరేష్, భద్రయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వికటకవి చలనచిత్ర చిత్రీకరణ ప్రారంభం

**తెలంగాణ వీణ/మందమర్రి:** పట్టణంలోని ఇందూ గార్డెన్ లో కరానా క్రియేషన్స్ పై నిర్మిస్తున్న వికటకవి చలనచిత్ర చిత్రీకరణ శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానంద యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి చిత్రీకరణం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికటకవి చిత్రం మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. చిన్న చిత్రాలను, షార్ట్ ఫిలిం లను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం మల్లేష్, షెడ్యం రవికుమార్, జక్కుల రాజన్న, గంగుల వీరేశం, యటకారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పాలన అభయహస్తం



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం రామవరం గ్రామపంచాయతీ ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తులు రెండో రోజు జోరుగా కొనసాగుతుంది మొదటిరోజు నగా శుక్రవారం 40 అప్లికేషన్ రెండో రోజు 60 అప్లికేషన్లు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాల మహాలక్ష్మి గృహజ్యోతి, యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు చేయూత రైతు భరోసపూర్తిస్థాయిలో నియోజకవర్గం తోపాటు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డులల్లో పథకాలు అమలుచేస్తామని పథకాలు అమలు పరచడంలో అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరించి అట్టడుగు వర్గాల నిరుపేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడారి రవి పంచాయతీ కార్యదర్శి వీరేష్ కుమార్ సీఏ మంజుల కవిత డీలర్ మంజుల గ్రామ లభ్యదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకై ప్రత్యేక బస్సులు నడపాలని బస్ డిపో ముందు ఏబీవీపీ ధర్నా




**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా క్రైమ్ ప్రతినిధి:** సిద్దిపేట్ జిల్లా సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్ మాట్లాడుతూ ఈ యొక్క నూతన ప్రభుత్వము అవసరాల కొరకు స్వార్థం కొరకు కేటాయించిన స్కీముల కారణంగా సామాన్య ప్రజలు విద్యార్థులు ఇబ్బందులకు గురి కావస్తుంది ఎందుకు అంటే సిద్దిపేట పట్టణానికి చుట్టుముట్టు గ్రామాల నుంచి అనేక మంది విద్యార్థులు వేలాదిగా చదువుకోవడానికి వస్తుంటారు నెలల వారిగా ఆర్టీసీ డిపార్ట్మెంట్ కి బస్సు పాసుల డబ్బులను చెల్లించినప్పటికీ విద్యార్థులు అధిక సంఖ్య బస్సులలో ఉండటం వల్ల ఎక్కలేని పరిస్థితి కాబట్టి విద్యార్థులు రాత్రులు కూడా బస్సుల కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి విద్యార్థుల కొరకు ఉదయం సాయంత్రం ప్రత్యేక బస్సు లను విద్యార్థులకు మాత్రమే కేటాయించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు అలాగే శాంక్షన్ అయినటువంటి 80 బస్సుల నుండి సిద్దిపేట జిల్లాకు 20 బస్సులను సిద్దిపేట జిల్లా విద్యార్థులకు ప్రత్యేకంగా కేటాయించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఏబీవీపీ భారీ ఎత్తున విద్యార్థులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిత్య,పవన్, ఏబీవీపీ నాయకులు హరీష్, చరణ్, పర్శారాం, నందు, రాహుల్, శంకర్, రవళి, శిరీషలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### - మర్కుక్ మండల్ ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ పాండు గౌడ్




**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన చిన్న బోయిని శ్రీనివాస్ అనారోగ్యం తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ పాండు గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు పాటు స్థానికులు డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు సోమ వెంకటేశం,ఎడెల్లి మల్లేశం, మేకల శ్రీనివాస్,రిపోర్టర్ దొడ్డచారి,ఉప్పరి నరేష్,బాల్ నర్స్,ఎల్లం,స్వామి,వెంకటేష్ తదితరులున్నారు.



# అయోధ్యలో 4 కోట్ల మంది నివసించేలా సౌకర్యాలు: ప్రధాని మోడీ

**తెలంగాణ వీణ/అయోధ్య:** జనవరి 22 కోసం ప్రపంచమంతా ఎదురు చూస్తోందని.. హిందుస్థాన్ చరిత్రలో జనవరి 22 విశిష్ఠమైన రోజుగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. శనివారం అయోధ్యలో ప్రధాని మోడీ.. రైల్వే స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు అమృత్ భారత్ రైళ్లు, ఆరు వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. "అయోధ్య ధామ్ కు అమృత్ భారత్ రైలును ప్రారంభిస్తున్నాం. అన్ని ప్రధాన నగరాలను కలుపుతూ వందేభారత్ రైళ్లు ఉన్నాయి. త్వరలో మరిన్ని నగరాలకు వందే భారత్ రైళ్లు విస్తరిస్తాం. దేశంలో మారుమూల ఆలయాలకు రైలు సౌకర్యం కల్పిస్తాం. గయ, లుంబిని, కపిలవస్తు, సారనాథ్ క్షేత్రాలను మరింత అభివృద్ధి చేస్తాం. అయోధ్యలో అన్ని వసతులతో టౌన్ షిప్ లు నిర్మిస్తున్నాం. అయోధ్యలో రద్దీ మేరకు రహదారులు విస్తరిస్తాం. అయోధ్యలో 4 కోట్ల మంది నివసించేలా అన్ని సౌకర్యాలు కల్పించాం. ఉత్తర్ ప్రదేశ్ అభివృద్ధిలో అయోధ్యది కీలక పాత్ర. అయోధ్య విమానాశ్రయానికి మహర్షి వాల్మీకీ పేరు



నామకరణం చేశాం. త్రికాలదర్శి అయిన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం జన్మధన్యం. రోజు 10 లక్షల మందికి సేవలు అందించేలా అయోధ్య విమానాశ్రయాన్ని నిర్మించాం. అయోధ్య ధామ్ లో ఎక్కడ చూసినా.. రామనామం వినిపించాలి. జనవరి



22న రాత్రి దేశమంతా ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి. జనవరి 23 నుంచి ప్రజలంతా అయోధ్యకు రావొచ్చు. అయోధ్యను శుభ్రంగా ఉంచటం అయోధ్య వాసులదే బాధ్యత" అని చెప్పారు.

---

# ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో నేవీ అధికారులకు కొత్త బ్యాడ్జీలు

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** గత ఏడాది సరికొత్త చిహ్నం(నిశానీ)తో ముందుకు వచ్చిన భారత నౌకాదళం తాజాగా అడ్మిరల్ స్థాయి అధికారుల కోసం కొత్తగా రూపొందించిన బ్యాడ్జీలను విడుదల చేసింది. మరాఠా సామ్రాజ్యాధినేత ఛత్రపతి శివాజీ మహరాజ్ వారసత్వాన్ని ఇవి ప్రతిబింబిస్తాయని ఇటీవల నౌకాదళ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. అడ్మిరల్, వైస్ అడ్మిరల్, రేర్ అడ్మిరల్‌లకు సంబంధించి మొత్తం ఐదు బ్యాడ్జీలను నౌకాదళం ఆవిష్కరించింది. భుజానికి ధరించే ఈ బ్యాడ్జీ అధికారి స్థాయిని తెలియజేస్తుంది. బ్యాడ్జీపై ఎరుపు రంగులో అష్టభుజి ఆకారంలోని చిహ్నం..ఎనిమిది దిక్కుల్లో నౌకాదళం దార్శనికతను



తెలియజేస్తుంది.ఛత్రపతి శివాజీ రాజముద్ర నుంచి స్ఫూర్తిపొంది నౌకాదళ చిహ్నంనుంచి దీన్ని తీసుకున్నారు.అష్టభుజాకారం మీద 'నౌకాదళ చిహ్నం'తో కూడిన బంగారు బటన్‌ను పొందుపరిచారు. బానిసత్వ మనస్తత్వాన్ని వదిలించుకోవాలనే సంకల్పాన్ని ఇది చాటుతుంది. కింద ఖడ్గం, టెలిస్కోప్ ఉన్నాయి. భారత సరికొత్త సామర్థ్యాలను, యుద్ధాల్లో ఆధిపత్యాన్ని 'ఖడ్గం' సూచిస్తుంది.దూరదృష్టిని టెలిస్కోప్ ప్రతిబింబిస్తుంది. ఇక అధికారి ర్యాంకును బట్టి బ్యాడ్జీ అంచు రంగు ఉంటుంది. భారత నౌకాదళానికి సరికొత్త చిహ్నాన్ని ప్రధాని మోడీ గత ఏడాదిసెప్టెంబర్‌లో ఆవిష్కరించిన విషయం తెలిసిందే.

---

## హింసాత్మకంగా మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం.. కొట్టుకున్న కౌన్సిలర్లు



**తెలంగాణ వీణ/లక్నో:** మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో హింస చెలరేగింది. కౌన్సిలర్లు ఎడాపెడా కొట్టుకున్నారు. ఒకరినొకరు ఈడ్చుకుని రోడ్డు వద్దకు వెళ్లారు. అక్కడ కూడా తన్నుకున్నారు. కౌన్సిలర్లను శాంతింపజేసేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్సీపై కూడా దాడి చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం మీరట్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం జరిగింది. బీజేపీ కౌన్సిలర్ రేఖా సింగ్ ఇంటి పన్ను గురించి ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికార బీజేపీ, ప్రతిపక్ష పార్టీలైన సమాజ్ వాదీ పార్టీ (ఎస్పీ), బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో సమావేశంలో ఘర్షణలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో మూడు పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఒకరిపై మరొకరు పిడిగుద్దులు కురిపించారు. కొందరిని రోడ్డు వద్దకు ఈడ్చుకెళ్లి కొట్టారు. శాంతింపజేసేందుకు ప్రయత్నించిన బీజేపీ ఎమ్మెల్సీ ధర్మేంద్ర భరద్వాజ్‌పై కూడా కౌన్సిలర్లు దాడి చేశారు.కాగా, మీరట్ బీజేపీ ఎమ్మెల్యే సోమేంద్ర తోమర్ వెంటనే అక్కడకు చేరుకున్నారు. కౌన్సిలర్లు కొట్టుకోవడాన్ని రికార్డ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు మీరట్ మేయర్ హరికాంత్ అహ్లువాలియా తెలిపారు.మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని షామ్లీ మున్సిపల్ కౌన్సిల్ బోర్డు మీటింగ్‌లో బీజేపీ కౌన్సిలర్లు కొట్టుకున్న ఒక రోజు తర్వాత మీరట్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో కూడా ఇలాంటి సంఘటన జరుగడం చర్చకు దారితీసింది.

## ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రయాంగిల్ లవ్.. అసూయతో యువకుడి హత్య




**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రయాంగిల్ లవ్ నడిచింది. ఒకే అమ్మాయితో ఇద్దరు యువకులు ప్రేమాయణం కొనసాగించారు. ఈ నేపథ్యంలో అసూయ వల్ల ఒక యువకుడు తన అనుచరులతో కలిసి మరో యువకుడ్ని హత్య చేశాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన 20 ఏళ్ల మహిర్, ఢిల్లీలోని పహర్‌గంజ్‌లో ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులో పనిచేశాడు. 21 ఏళ్ల యువతితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. అయితే 18 ఏళ్ల అర్మాన్ ఖాన్ కూడా ఆ మహిళతో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకున్నాడు.కాగా, మహిర్, ఆ యువతి వీడియో కాల్‌లో మాట్లాడుకోవడం అర్మాన్ కంటపడింది. దీంతో ఆమెతో ఎప్పుడూ మాట్లాడవద్దని మహిర్‌ను అతడు హెచ్చరించాడు. అలాగే ఆ యువతి మొబైల్ ఫోన్ లాక్కున్నాడు. అంతటితో ఆగక మహిర్ అడ్డుతొలగించేందుకు ప్లాన్ వేశాడు. భాగీరథి విహార్ ప్రాంతానికి వస్తే యువతి మొబైల్ ఫోన్ తిరిగి ఇస్తానని మహిర్‌కు ఫోన్ చేశాడు. బుధవారం రాత్రి అక్కడకు వచ్చిన అతడ్ని తన ఇద్దరు అనుచరులతో కలిసి కత్తితో పొడిచి హత్య చేశాడు. ఆ తర్వాత వారు అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు వీధిలోని రోడ్డు పక్కగా యువకుడి మృతదేహం పడి ఉండటాన్ని స్థానికులు చూశారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. అర్మాన్ ఖాన్‌తో పాటు అతడి అనుచరులైన 21 ఏళ్ల ఫైజల్, 19 ఏళ్ల సమీర్‌ను అరెస్ట్ చేశారు. మహిర్ హత్యకు లవ్ ట్రయాంగిల్, అసూయ కారణమని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు బోల్తా.. ఇద్దరు ప్రయాణికులు మృతి, 55 మందికి గాయాలు



**తెలంగాణ వీణ/ముంబై:** ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు మరణించారు. మరో 55 మంది గాయపడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే అధికారులు రంగంలోకి దిగారు. సమీపంలోని ఆసుపత్రులకు క్షతగాత్రులను తరలించి చికిత్స అందిస్తున్నారు. మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం 7.30 గంటల సమయంలో మాంగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్హాని ఘాట్ ప్రాంతంలో ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా 55 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. కాగా, మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లాలో తరచుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో 42 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు 300 అడుగుల లోయలో పడిపోయింది. ఐదుగురు మైనర్లతో సహా 13 మంది మరణించారు. 29 మందికి పైగా గాయపడ్డారు. అయితే కొండలు, ఘాట్ మార్గం కావడం, రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో బస్సు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండటంపై జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రాముడు హిందువులకే కాదు, ప్రపంచం మొత్తానికి చెందినవాడు: ఫరూక్ అబ్దుల్లా

**తెలంగాణ వీణ/శ్రీనగర్:** రాముడు కేవలం హిందువులకే కాదని, ప్రపంచం మొత్తానికి చెందినవాడని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి కృషి చేసిన ప్రజలందరినీ ఆయన అభినందించారు. శనివారం ఏఎన్ఐ వార్తా సంస్థతో ఫరూక్ అబ్దుల్లా మాట్లాడారు. అయోధ్యలో రామాలయం ప్రారంభానికి సిద్ధమైందని, దీని నిర్మాణానికి కృషి చేసిన వారందరికీ అభినందనలు చెబుతున్నానని అన్నారు. 'రాముడు కేవలం హిందువులకు మాత్రమే చెందినవాడు కాదు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆయన చెందినవాడని నేను యావత్ జాతికి చెప్పాలనుకుంటున్నా. ప్రపంచంలోని ప్రజలందరికీ ఆయన ప్రభువు. ఇది పుస్తకాలలో రాసి ఉంది' అని తెలిపారు.కాగా, సోదరభావం, ప్రేమ, ఐక్యత, ఒకరికొకరు సహాయం చేసుకునే సందేశాన్ని శ్రీరాముడు ఇచ్చారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. 'ఆయన (రాముడు) సోదరభావం, ప్రేమ, ఐక్యత, ఒకరికొకరు సహాయం చేసుకోవాలన్న సందేశాన్ని ఇచ్చారు. మతం లేదా జాతితో సంబంధం లేకుండా అణగారిన ప్రజలను ఉద్ధరించాలని విశ్వవ్యాప్తంగా సందేశాన్ని ఇచ్చారు. ఈ ఆలయం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మన దేశంలో క్షీణిస్తున్న సోదరభావాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా నేను దేశ ప్రజలకు చెప్పాలనుకుంటున్నా. ఆ సోదరభావాన్ని కొనసాగించాలని ప్రతి ఒక్కరికీ నేను చెబుతున్నా' అని అన్నారు.




## లఖ్‌బీర్ సింగ్‌ను ఉగ్రవాదిగా ప్రకటించిన కేంద్రం



**తెలంగాణ వీణ/కెనడా:** కెనడాకు చెందిన బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ గ్యాంగ్‌స్టర్ లఖ్‌బీర్ సింగ్ లాండాను భారత ప్రభుత్వం టెర్రరిస్టుగా ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ శనివారం ప్రకటన విడుదల చేసింది. ఇండియా-కెనడా మధ్య హర్దీప్ సింగ్ హత్య కేసు వివాదం కొనసాగుతున్న వేళ ఇండియా ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, లఖ్‌బీర్ సింగ్ (33)కు పంజాబ్ శాశ్వత నివాసం ఉందని ఎంహెచ్ఎ తెలిపింది. అతడిని ఉగ్రవాదులతో సంబంధం ఉందని చెప్పింది. లాండా ప్రస్తుతం కెనడాలో ఉంటున్నాడు. 2021లో మొహాలీలోని పంజాబ్ పోలీస్ ఇంటెలిజెన్స్ హెడ్‌క్వార్టర్‌పై జరిగిన రాకెట్ దాడిలో లాండా ప్రమేయం ఉందని, ఇతర ఉగ్రవాద కార్యకలాపాలతో పాటు, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. 1989లో పంజాబ్‌లోని తార్న్ తరణ్ జిల్లాలో జన్మించిన లాండా, 2017లో కెనడాకు పారిపోయాడు.

## కొత్త ఏడాది నుంచి డీజిల్, పెట్రోల్ వాహనాలు కొనొద్దు..

- అధికారులను ఆదేశించిన హిమాచల్ సీఎం



**తెలంగాణ వీణ/సిమ్లా:** గ్రీన్ అండ్ క్లీన్ హిమాచల్ ప్రదేశ్ లక్ష్యాన్ని సాధించేందుకు ఆ రాష్ట్ర సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు కీలక నిర్ణయం తీసుకున్నారు. 2024 కొత్త ఏడాది నుంచి డీజిల్, పెట్రోల్ వాహనాలు కొనవద్దని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. 'గ్రీన్ అండ్ క్లీన్ హిమాచల్' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఇంధన వాహనాలను దశల వారీగా ఈ-వాహనాలతో భర్తీ చేయాలని సూచించారు. ఒకవేళ పెట్రోల్ లేదా డీజిల్ వాహనాల కొనుగోలు అవసరమైన పక్షంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందాలని స్పష్టం చేశారు.కాగా, హిమాచల్ ప్రదేశ్‌లో పచ్చదనం కోసం సీఎం సుఖ్‌విందర్ సింగ్ తొలి నుంచి ప్రయత్నిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి పలు రాయితీలు ప్రకటించారు.స్థిర ప్రయ త్నాల వల్ల ప్రభుత్వ శాఖల్లోని ఈ-వాహనాల సంఖ్య 185కు చేరినట్లు తెలిపారు. రాష్ట్రంలో రిజిస్టర్ అయిన ప్రైవేట్ ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య 2,733 అని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ ఆర్టీసీ బస్సులను కూడా దశల వారీగా ఈ బస్సులుగా మారుస్తా మని వెల్లడించారు. అలాగే సీఎం సుఖ్‌విందర్ సింగ్ కూడా గత కొన్ని నెలలుగా ఈ-వాహనాన్ని వినియోగిస్తూ ఆదర్శంగా నిలిచారు.

## శిశువుకు శ్వాసకోశ వ్యాధి..

### నయం చేసేందుకు వాతలు పెట్టడంతో మృతి

**తెలంగాణ వీణ/భోపాల్:** శిశువుకు శ్వాసకోశ వ్యాధి సోకింది. అయితే మూఢ నమ్మకంతో రోగం నయం చేసేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. ఎర్రగా కాల్చిన ఇనుప రాడ్‌తో శిశువుకు వాతలు పెట్టారు. ఈ నేపథ్యంలో పసి బాబు మరణించాడు. మధ్యప్రదేశ్‌లోని షాహ్‌దోల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బంధ్వా గ్రామంలో నెలన్నర రోజుల కిందట పుట్టిన శిశువుకు న్యూమోనియా సోకింది. శ్వాసకోశ సంబంధిత సమస్యతో బాధ పడుతున్న ఆ పసి బిడ్డ రోగం నయం చేసేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. మూఢ నమ్మకంతో కాల్చిన ఇనుప రాడ్‌తో శిశువు శరీరంపై వాతలు పెట్టారు.కాగా, కాలిన గాయాలైన పసి బిడ్డ అనారోగ్యం మరింతగా క్షీణించింది. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు డిసెంబర్ 21న జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. దీంతో పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)లో ఉంచి చికిత్స అందించినట్లు డాక్టర్ జీఎస్ పరిహార్ తెలిపారు. అయితే శుక్రవారం ఆ పసి బాబు మరణించినట్లు ఆయన వెల్లడించారు.





## కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభించాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ నుండి పోచమ్మ గుడి వరకు అటు నుండి లక్ష్మీస్టార్చ్ గోడ వరకు కొత్త సిమెంటు రోడ్డు నిర్మాణానికి 47 లక్షల రూపాయలు మంజూరై సుమారు ఆరు నెలలు గడుస్తున్నా రోడ్లు వేయకపోవడం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో శనివారం అన్నపూర్ణ కాలనీలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్ కలిసి పర్యటించారు. రోడ్డు నిర్మాణ పనులు తొందరగా ప్రారంభించాలని అధికారులకు సూచించడంతో సంబంధిత కాంట్రాక్టర్ చేయటం లేదని చెప్పడంతో ఎమ్మెల్యే గారు స్వయంగా సంబంధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి త్వరగా పనులు ప్రారంభించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారసా నాయకులు మల్లేష్ యాదవ్ విట్టల్ యాదవ్ అంజి దేవులపల్లి యాదగిరి అశు అర్జున్ శివ గుండు రమేష్ ప్రీతి రెడ్డి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి నాట్య గురువులు శ్రీవిద్య కిడంబి శిష్య బృందం చే కూచిపూడి నృత్య పారదర్శన ఎంతగానో అలరించింది. రంగపూజ, మండూక శబ్దం, గణేశా కౌతం, మూషిక వాహన, జతిస్వరం, భామాకలాపం, లింగాష్టకం, భామాకలాపం, తుళువ రాజేంద్ర శబ్దం, జయ జయ స్వామిన్, రామదాసు కీర్తన, అన్నమాచార్య కీర్తన, త్యాగరాజ కీర్తన, మంగళం అంశాలను ప్రణవి, హంసిని, చందన, సువర్షిణి, జ్యోతి, నూతన, కావ్య, ఛాయా, ఆద్వి, అవని, దేవి భవాని, అభిజ్ఞ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మోడ్రన్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ మేనేజ్మెంట్ ఎడ్యూకేషన్‌లో ఇండియాస్ వరల్డ్ రికార్డు కైవసం చేసుకున్న ఓయూ







**తెలంగాణ వీణ/ఓయూ:** మోడ్రన్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ మేనేజ్మెంట్ ఎడ్యూకేషన్ లో ఇండియాస్ వరల్డ్ రికార్డు కైవసం చేసుకున్న ఒయూ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శనివారం ఒకే అశంపై 102 కళాశాలల్లో 102 మంది రోసోర్స్ పర్సన్లతో సెమినార్ నిర్వహించి రికార్డు స్వంతం చేసుకున్నారు. మోడ్రన్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ మేనేజ్మెంట్ ఎడ్యూకేషన్లో ఇండియాస్ వరల్డ్ రికార్డు సాధించారు. ఈ సెమినార్ ఉదయం 11 గంటల నుంచి 12 మధాహ్నం వరకు 815 మంది అధ్యాపకులు, 20,350 మంది విద్యార్థులు ఒకే అంశంపై ప్రపంచరికార్డు కోసం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్లో ఆసక్తిగా, ఉత్సాహంగా పాల్గొన్న వారిని డిపార్ట్మెంట్ హెడ్,ప్రున్సిపల్ ప్రొ. శ్రీరాములు అభినందించి కృతజ్ఞతలు చెప్పారు. గ్లోబల్ మేనేజ్మెంట్ ఎడ్యూకేషన్ లో ఆధునిక పోకడలలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రొ. శ్రీరాములు పేర్కొన్నారు. ప్లేస్ మెంట్‌లో తమ డిపార్ట్మెంట్ తెలంగాణలో మొదటి స్థానంలో ఉండటం పట్ల తాము గర్వంగా ఫీలవుతున్నామన్నారు. అనంతరం ప్రొ.పి. వెంకటయ్య మేనేజ్ మెంట్ విద్య యొక్క ఉపయోగాల గురించి వివరించారు. ప్రపంచీకరణ, సాంకేతికత, జనాభా, సామాజిక అవసరాలల్లో మేనేజ్మెంట్ ఉపయోగాల గురించి ప్రొ.స్మితా సాంబ్రాణి, ప్రొ.వై. జాంగీర్, డా.జి. విద్యాసాగర్రావు వివరించారు. అరిస్టాటిల్ కాలేజ్ కి చెందిన ఎల్. శ్రీనివాస్ రెడ్డి సదస్సు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులతో పాటు డా. వి. సమున్నత, డా.బి.ఆర్చన. ఓ.యూ అనుబంధ కళాశాలలు, రీసర్చ్ స్కాలర్స్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.

## ప్రైవేట్ బస్సు బోల్తా.. ఇద్దరు మృతి

**తెలంగాణ వీణ/ముంబై:** మహారాష్ట్రలోని రాయగఢ్‌జిల్లాలో తమ్హాని ఘాట్ ప్రాంతంలో శనివారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా పడి ఇద్దరు మరణించగా, 55 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించారు. స్థానిక పోలీస్‌లు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. రాయ్‌గఢ్ జిల్లాలో కొండలు, ఘాట్ మార్గం, రోడ్లు అధ్వాన్నంగా ఉండడంతో తరచుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో 42 మందితో వెళ్తున్న బస్సు లోయలోపడి మొత్తం 13 మంది మరణించారు.



## శ్రీ చైతన్య ఒలంపి యాడ్ స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**తెలంగాణ వీణ/ఉప్పల్:** ప్రతిఒక్కరూ కష్టపడి చదువుకుని, మన గురించి కష్టపడుతున్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, చదువుకుంటే సాధించలేనిది ఏమీ లేదనారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ మేరకు మల్లాపూర్ డివిజన్ దత్తాత్రేయ నగర్ లోని శ్రీ చైతన్య ఒలంపి ఆడ్ స్కూల్ కాలమానాన్ని ఆవిష్కరించడానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో విచ్చేసి, గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ పెద్దింటి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానాన్ని ఆవిష్కరించారు. ఈ కార్ర్యమానికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని మన గురించి కష్టపడుతున్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, చదువుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, చదువుతోపాటు క్రీడారంగంలో స్కూల్ కి పేరు తీసుకురావాలని, కష్టపడి చదివి మంచి ర్యాంకులు తెచ్చుకున్న విద్యార్థులకు బి ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు ఉంటాయని, ఎల్లవేళలా ఎవరికి ఈ ఆపద వచ్చిన నేనున్నానని, విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పినట్టు వినాలని, భవిష్యత్తు తరానికి మనం ఆదర్శం కావాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సాయిరాం రెడ్డి, మౌనిక రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా రోడ్ల తవ్వకాలు

### - పట్టించుకోని అధికారులు... - చోద్యం చూస్తున్న అధికారులు







**తెలంగాణవీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో యథేచ్ఛగా రోడ్ల తవ్వకాలు కొనసాగుతున్నాయి. అనుమతులు లేకుండానే రోడ్లను తవ్వి డ్రైనేజ్ కలెక్షన్ తీసుకుంటున్నా అఅధికారు పట్టించుకోవటం లేదని ఆరోపనలు వినిపిస్తోన్నాయి. అప్పుడే కాలనీల్లో రోడ్డు బాగుపడ్డాయనీ సంబర పడుతున్న కొద్ది రోజుల్లోనే కాలనీలో డ్రైనేజీ పైపులైన్ల కోసం, మంచినీటి పైపులైన్ల కోసం విచ్చలవిడిగా రోడ్లను తవ్వకాలు చేపడుతూ రోడ్లను ధ్వసం చేస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదనే విమర్శలున్నాయి. ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలు ఉండటం వల్లనే దర్జాగా రోడ్డు తవ్వకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. రాత్రి, పగలు తేడా లేకుండా రహదారులను కట్టింగ్ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పద్మశాలీ టౌన్ షిప్ లోని ప్రధాన రహదారిని తవ్వి పైపులైన్లు, స్పీడ్ బ్రేకర్లు వేస్తూన్నారు. మరో వైపు మౌలాలీ హెబ్బీ కాలనీలో రోడ్డు తవ్వకాలు చేపట్టి పైపులైను పనులను చకచక చేపడుతన్నారు. ఇదంతా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే చేపడుతున్నారు. ఇదేమంటే అధికారి చెబితేనే తవ్వకాలు చేపట్టామనీ, కార్పొరేటర్ , మాజీ కార్పొరేటర్లు చెప్పడంతోనే పనులు పూర్తి చేస్తున్నామని సిబ్బంది చెప్పడం శోచనీయం. సర్కిల్ పరిధిలో నిత్యం ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నా ఇంజనీరింగ్ విభాగం అధికారులు , జలమండలి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి అక్రమంగా చేపడుతున్న రోడ్ల తవ్వకాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కాలనీవాసులు కోరుతున్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహావడి పూజ




**తెలంగాణ వీణ/లాలాపేట్:** ఇందిరానగర్ బి కాలనీలో ఘనంగా అయ్యప్ప స్వామి మహావడి పూజ సికింద్రాబాద్, వార్తా మిర్రర్ డిసెంబర్ 30... లాలాపేట్ ఇందిరానగర్ బి కాలనీలో కె. నాగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మ హాపడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మంది స్వాములు పూజలో పాల్గొని అయ్యప్ప పాటలు పాడి భజనలు చేశారు. దీంతో ఈ ప్రాంతం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అయ్యప్పలకు అన్నప్రసాదం వడ్డించి స్వాములను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కె. వెంకటేష్, సిద్ధు, అంజమ్మ, ప్రభాకర్, ఎల్ఎల్బీ శ్రీనివవాస్, అయ్యప్పస్వామి యస్వంత్తో పాటు పలువురు అయ్యప్పలు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**తెలంగాణ వీణ/దుండిగల్:** దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నీ కౌన్సిల్ సభ్యులు, అధికారులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. 545.50 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులంతా ప్రజల్లో తిరుగుతూ పార్టీలకతీతంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసినపుడూ ప్రజల మన్నలను పొందవచ్చన్నారు. ప్రజల్లో,ప్రజలతో మమేకమై ప్రజల కోసం పనిచేసే నాయకుడికి ఓటమి ఉండదనడానికి నిదర్శనం ఇటీవల జరిగిన ఎన్నికల్లో కుత్బుల్లాపూర్‌లో మూడవసారి బిఆర్ఎస్ విజయం సాధించడమేనన్నారు. ఎమ్మెల్యే విజయ రహస్యం అడిగిన కౌన్సిలర్లతో సరదాగా మాట్లాడుతూ రోజూ ఉదయం వ్యాయామం, ధ్యానం చేయడం మన దగ్గరకు వచ్చిన ప్రతీ ఒక్కరిని ప్రేమతో పలకరించి వారి సమస్యను తీర్చడమే తన విజయ రహస్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ,కమిషనర్ సత్యనారాయణ,ఎమ్మార్వో సుచరిత, కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## న్యాయ సలహాదారులుగా రమేష్ బాబు విశ్వనాధుల




**తెలంగాణవీణ/హైదరాబాద్:** విశ్వకర్మ , విశ్వబ్రహ్మణ జర్నలిస్టు అసోసిషేయన్ ఆఫ్ తెలంగాణ సంఘం న్యాయ సలహాదాలుగా 'రమేష్ బాబు విశ్వనాధుల' వ్యవహరించనున్నారు. సంఘం బలోపేతానికి సమిష్టిగా ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర విశ్వబ్రహ్మణ జర్నలిస్టులు ఐక్యంగా ఉం టూ హక్కుల సాధనకు శక్తివంచన లేకుంగా కృషి చేయాలన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ చక్రిపురం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి శనివారం ఆవిష్కరించారు. కాలనీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. క్యాలేండ్ అవిష్కరణలో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి , ప్రధాన కార్యదర్శి కట్కూరి బుచ్చిరెడ్డి అవినాష్ భారత్ గ్యాస్ అధినేత డి మల్లారెడ్డి, శ్రీరామ్ బేకరీ అధినేత విజయ్ కుమార్ రెడ్డి , టిఆర్ఎస్ నాయకులు నేమురి మహేష్ గౌడ్, బాల్రెడ్డి ,చక్రిపురం కాలనీ ఉపాధ్యక్షులు డిఎం కొండారెడ్డి, కోశాధికారి అర్జున్ వరాల, ఉప కోశాధికారి సంతోష్ గుప్తా సంయుక్త కార్యదర్శి ఎన్ జగన్మోహన్ రెడ్డి, జి మురళి ,వెంకటేష్ గుప్తా , వేణుగోపాల్ రెడ్డి, అంజనేయులు, గంగిరెడ్డి ,వెంకట్రెడ్డి లక్ష్మణ్ గౌడ్ ఎస్ కే నజీర్, ఏం చంద్రారెడ్డి, శంకర్ నాయక్, మైపాల్ రెడ్డి ,వెంకటేశ్వరరావు, రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క



**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు మండలం లోని మల్లంపెల్లి గ్రామానికి చెందిన క్రీ శే మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ గారి సోదరుడు కుసుమ జయప్రకాష్ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఇదే గ్రామానికి చెందిన మేకల జనార్ధన్ రెడ్డి ఇటీవలే మరణించగా వారి కుటుంబాలను పరామర్శించిన పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధి లు మంత్రి వెంట ఉన్నారు.

## ప్రభుత్వ పాలన జనరంజకం కావాలి

**- పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ద్వారా పథకాల మంజూరు అమలుతో ప్రజాపాలన జన రంజకం కావాలని పదో వార్డ్ కౌన్సిలర్ మునుగడప పద్మ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. శనివారం పదో వార్డులో జరిగిన ప్రజా పాలనలో భాగంగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులు పారదర్శకంగా పరిశీలన చేసి నిజమైన లబ్ధిదారులకు పథకాలను మంజూరు చేసినప్పుడు ప్రభుత్వ పాలన జనరంజకంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం టీం లీడర్ ఆర్ ఐ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు జవాబుదారుతనంగా దరఖాస్తు నెంబరు కేటాయించి రసీదు ఇవ్వటం జరుగుతుందని ప్రజలందరూ దరఖాస్తుల సమయంలో అధికారులకు సహకరించి ప్రజా పాల న ద్వారా నిజమైన లబ్ధిదారులు లబ్ధి పొందాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్స్ జి. కృష్ణ, సుజిత, బిల్ కలెక్టర్స్ శేషు కుమార్, రాజేశ్వరరావు, ఇస్లావత్ మౌలాలి, కుమార్, అంగన్వాడి టీచర్ సరోజ, నీలవేణి, షానాజ్ బేగం, ఆర్పీలు కవిత, జానకి, మున్సిపల్ వర్కర్స్ ప్రభు దాస్, సందీప్, శాంత, భాష, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశా వర్కర్ రాజమణి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకారణ...



**తెలంగాణ వీణ/ములుగు:** కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం కొత్తూరు రాజన్నపేట తుపాకులగూడెం ప్రజా పాలానా కార్యక్రమంలో పాల్గొన్న కన్నాయిగూడెం మండల జడ్పీటీసీ నామ కరం చందు ఎంపీపీ జనగాం సమ్మక్క మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా ఇంచార్జి జాడి రాంబాబు వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ ప్రజలకు సూచన కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రజలకు తెలియజేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులుదరఖాస్తు దారుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్కులు కూడా ఉంటాయిఆరు గ్యారంటీ స్కీంలకూ ఒకే దరఖాస్తు ఉంటుందికుటుంబానికి ఒక యూనిట్ చొప్పున ఫారం ఇస్తారురైతు భరోసా కోసం రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలికౌలు రైతు, రైతు కూలీలు కూడా దరఖాస్తూ చేసుకోవాలిరైతుల అయితే పట్టాదార్ పాస్ బుక్ నంబర్ రాయాలికౌలురైతు అయితే సాగు చేస్తున్న సర్వే నంబర్ రాయాలికూలీలు ఈజీఎస్ కార్డు నంబర్ రాయాల్సి ఉంటుందివివరాలు మొత్తాన్ని అధికారులు తనిఖీ చేసి అప్లికేషన్ తీసుకొని రసీదు ఇస్తారుప్రజలకు అర్థం అయ్యేలా తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతిల స్థానిక సర్పంచ్ లు స్థానిక కార్యదర్శి లు ప్రభుత్వ అధికారులు మండల రెవిన్యూ అధికారులు అంగన్వాడీలు ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అందించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ప్రజాపాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు అందించే ప్రతి దరఖాస్తుని స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియంక అల తెలిపారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీలోని పాత పాల్వంచ 2వ వార్డు, టేకులపల్లి మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల యొక్క దరఖాస్తులను పరిశీలించారు. జిరాక్స్ దరఖాస్తు తెచ్చినట్లు గమనించిన కలెక్టర్ దరఖాస్తులు ఉచితంగా అందచేస్తున్నామని ఆమె తెలిపారు. ఇంకా ఏదైనా సమస్య ఉంటే తెల్ల కాగితంపై వ్రాసి ఇవ్వాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తుకు తప్పని సరిగా రసీదు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే వచ్చిన ప్రతి దరఖాస్తు రిజిష్టర్ లో నమోదులు చేస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తులు నింపుటలో ఏమైనా సమస్య వస్తే ప్రజాపాలన కార్యక్రమ హెల్ప్ డెస్క్ లు కానీ, ప్రభుత్వ సిబ్బందిని సంప్రదించాలని చెప్పారు. దరఖాస్తులు జిరాక్స్ తీయడంతో అధికంగా వసూళ్లు చేస్తే జిరాక్స్ కేంద్రం మూసివేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. 31వ తేదీ ఆదివారం, జనవరి 1న ప్రభుత్వ సెలవు రోజులని అట్టి రోజుల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరగదని చెప్పారు. తిరిగి జనవరి 2వ తేది నుండి 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్ట్ ల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగమే మీ మీ గ్రామాలు, వార్డులల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు చేయూతకు సంబంధించిన 5 అంశాల పట్ల దరఖాస్తులు స్వీకరిస్తారని, తీసుకున్న ప్రతి దరఖాస్తుకు రశీదు ఇస్తారని చెప్పారు. దరఖాస్తులు పరిశీలించిన కలెక్టర్ దరఖాస్తు లో ఎక్కడైనా ఖాళీలు ఉంటే నింపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దరఖాస్తు అసంపూర్తిగా ఉంటే ఆన్లైన్ ప్రక్రియకు ఇబ్బంది వస్తుందని కాబట్టి ప్రభుత్వ యంత్రాంగం ప్రజల నుండి



తీసుకునే ప్రతి దరఖాస్తు నిశిత పరిశీలన చేయాలని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని, ప్రజలు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్, ప్రభుత్వ సిబ్బంది దృష్టికి తేవాలని చెప్పారు. దళారుల మాటలు నమ్మొద్దని చెప్పారు. ఏదేని సహాయతకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 08744-241950 కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయాలని చెప్పారు. ప్రభుత్వమే ప్రతి ఇంటికి దరఖాస్తులు ఉచితంగా పంపిణీ చేశామని చెప్పారు. అర్హులలైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ. పథకాలు అందించాలన్న లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి ప్రతికుటుంబం నుండి దరఖాస్తులు తీసుకుంటన్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ సమాచారం ప్రజలకు అవగాహన కొరకు టాం టామ్ మైకులు ద్వారా గ్రామాలు వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం నిర్వాహణకు గ్రామ పంచాయతీలు వార్డుల వారీగా షెడ్యూల్ ను ఖరారు చేసి అట్టి షెడ్యూల్ ప్రకారం రెండు షిఫ్ట లల్లో అనగా ఉదయం 8 నుండి 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లోకి తెస్తూ వారి సమస్యలను పరిష్కరించడం అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చడం ప్రజలకు సామాజిక న్యాయం ఆర్థిక సాధికారత చేకూర్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం ప్రజాపాలన సభల కోసం విస్తృత స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామ సభల వద్ద రద్దీ, తోపులాటలు ఆస్కారం లేకుండా మహిళలు, పురుషులు, దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసి ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుండి అధికార బృందాలు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు వివరాలను ప్రత్యేక క్రమసంఖ్య కేటాయింపు చేస్తూ రిజిస్టర్ లో నమోదు చేస్తూ, దరఖాస్తుదారులకు రశీదులు అందిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తుల వివరాలను కంప్యూటరీకరణ చేసేందుకు వీలుగా టీమ్ లీడర్లు వాటిని భద్రపరచాలని చెప్పారు. ఉదయం 8 గంటలకే ప్రజాపాలన సభలతో పల్లెలు, వార్డులలో సందడి మొదలయ్యిందని చెప్పారు. ప్రతిచోటా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి దరఖాస్తులు అందిస్తున్నారని చెప్పారు. ముందుగానే ప్రజలకు దరఖాస్తులను అందచేయడం వల్ల నింపుకుని వస్తున్నారని వచ్చిన తదుపరి అన్ని కాలాలు పరిశీలించాలని చెప్పారు. దరఖాస్తులు ఎలా నింపాలనే అంశంపై అంగన్వాడీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాలు, హెల్ప్ డెస్క్ లు ద్వారా దరఖాస్తు దారులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. సభలు ప్రారంభమైన వెంటనే అధికారులు ప్రజాపాలనపై తయారు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై ప్రజల సౌలభ్యం కోసం అవసరమైన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు తో పాటు అధికార యంత్రాంగం పూర్తి పారదర్శకత జవాబుదారీతనంతో వ్యవహరించేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.దరఖాస్తుల స్వీకరణ, రసీదులు అందజేత, రిజిస్టర్ల నిర్వహణ, వివరాల నమోదు, తాగు నీరు, షామియానాలు వంటి వసతులను పరిశీలించి ప్రజల యొక్క స్పందన అడిగి తెలుసుకున్నారు. చిన్న ఇబ్బందులకు కూడా తావు లేకుండా పకడ్బందీగా సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పీ సీఈఓ విద్యాలత తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీల చిల్లర దోపిడి

**- వినియోగదారులపై అదనపు భారం**
**- దందాపై ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం**
**- గ్యాస్ డెలివరీ సమయంలో కనిపించని కాంటాలు - పట్టించుకోని అధికారులు**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గ్యాస్ డెలివరీ బాయ్ ల వ్యవహారం వినియోగదారులకు తలనొప్పిగా మారింది. డబ్బు ఇస్తేనే సిలిండర్లను డెలివరీ చేస్తున్నారు. ఉచితంగా దింపాల్సిన సిలిండర్కు ముక్కుపిండి కనీసం రూ.30 నుండి 60 వరకు డెలివరీ చార్జీని అనధికారికంగా వసూలు చేస్తున్నారు. అపార్టుమెంట్లలో అంతస్తు పెరిగే కొద్దీ రేటు కూడా పెంచుతున్నారు. ఎవరైనా ఎందుకివ్వాలని ప్రశ్నిస్తే వారికి వచ్చే నెలలో సిలిండర్ డెలివరీ చేయకుండా వేధిస్తున్నారు. ఇలా దోపిడీ చేసిన మొత్తంలో కొన్ని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకూ వాటా వెళుతోంది. ఈ వ్యవహారం తెలిసినా పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. నిబంధనల



ప్రకారం వినియోగదారులకు సిలిండర్లను డెలివరీ చేసేందుకు ఏజెన్సీలే వాహనాలు, బాయ్స్ ను అందుబాటులో ఉంచుకోవాలి. బాయ్స్ కు వారే జీతాలివ్వాలి. అయితే ఏజెన్సీ నిర్వాహకులు ఇక్కడే ట్రిక్కు ప్లే చేస్తున్నారు. సొంతంగా ఆటోలున్న వారికి సిలిండర్ల డోర్ డెలివరీ బాధ్యతను అప్పగిస్తున్నారు. ఆటోకు గానీ, డెలివరీ బాయ్ కు వేతనం గానీ చెల్లించరు. ఆటో యజమానే వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవాలి. ఇదే అదనుగా వారు దోపిడీ చేస్తున్నారు. ఎక్కువ కనెక్షన్లు ఉన్న ఏజెన్సీలకు అయితే ఆటో యజమానులే ఎదురు చెల్లించి మరీ ఒప్పందం చేసుకుంటున్నారు. తర్వాత సిలిండర్పై రూ.30 నుంచి రూ.60 వరకు అదనంగా వసూలు చేసుకుని గిట్టుబాటు చేసుకుంటున్నారు.

### పట్టించుకోని అధికారులు...

చిల్లర దోపిడీ గురించి పౌర సరఫరాల అధికారులు పట్టించుకోవడం లేదు. నెలవారీగా ఏజెన్సీ నిర్వాహకుల నుంచి మామూళ్లు తీసుకుని మిన్నకుండిపోతున్నట్లు ఆరోపణలున్నాయి.



ఎక్కడైనా బాయ్ డెలివరీ కోసం డబ్బు వసూలు చేస్తే తమకు చెప్పాలని పేపర్లలో ప్రకటనలు ఇవ్వడం తప్ప ఎక్కడ డెలివరీ తీరు పరిశీలించడం లేదు. వారు కార్యాలయాలను వదిలి సిలిండర్ల డెలివరీ సమయంలో మెరుపు దాడులు నిర్వహిస్తే దోపిడి బాగోతం బయటకు వచ్చే అవకాశం ఉంది. లేకపోతే దోపిడి తంతు నిరంతరంగా కొనసాగుతూనే ఉంటుందని వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది.

### కొత్తగూడెంలో అదనపు బాదుడు...

కొత్తగూడెంలోని కొంతమంది గ్యాస్ డెలివరీ బాయ్స్ విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. ఉచితంగా డెలివరీ చేయాల్సిన బాయ్స్ వినియోగదారుల నుండి అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి ఉంది. అదనపు వస్తువులపై ఫిర్యాదు చేసిన గ్యాస్ ఏజెన్సీనిర్వాహకులు మామూలుగా తీసుకుంటున్నారు తప్ప చర్యలు తీసుకొని పరిస్థితి ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## యూనియన్లకు అతీతంగా కార్మిక హక్కులను కాపాడుతాం

**తెలంగాణ వీణ/మందమర్రి:** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా యూనియన్లకు అతీతంగా, ఐక్యంగా ఉద్యమించి, కార్మిక హక్కులను కాపాడుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ఏరియాలోని సివిల్ విభాగంలో ఆత్మీయ సమ్మేళన నిర్వహించి, అనంతరం ద్వార సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందుగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో పోరాడే, కార్మికులను, కార్మిక హక్కులను కాపాడే ఎర్రజెండా యూనియన్ ఆయన ఏఐటీయూసీ ని ఆదరించి, ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా, సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మిక వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఏరియాలో, సింగరేణిలో గెలిచిన సంఘంగా, కార్మిక హక్కులను కాపాడే విధంగా, యాజమాన్యం, ప్రభుత్వాలతో మాట్లాడి, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎన్నికలు ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. సింగరేణిలో సర్కారు సంఘాలతో



కార్మికుల సమస్యలు పరిష్కారం కావని గ్రహించి, ఏఐటీయూసీ కి పట్టం కట్టినందుకు కార్మికుల రుణం తీర్చుకుంటామని, ఈ గెలుపును కార్మికుల విజయంగా అభివర్ణిస్తూ, గెలుపును కార్మికులకే అంకితం చేశారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ, వారి న్యాయమైన కోరిక మేరకు హై పవర్ కమిటీ వేతనాలు యాజమాన్యంతో పోరాడి అమలు చేయిస్తామని తెలిపారు. అనంతరం సివిల్ విభాగం నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ సివిల్ విభాగం పిట్ ఉపాధ్యక్షుడిగా మర్రి వెంకటేశ్వరరావు, పిట్ కార్యదర్శిగా కాల్వల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ రాజేందర్, ఆర్గనైజర్ గా బాల మురళి, కోశాధికారిగా బోనాల మహేందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సిహెచ్ఫి శర్మ, ట్రేడ్ మేన్స్ నాయకులు టేకుమట్ల తిరుపతి, వెల్ది ప్రభాకర్, డ్రైవర్స్ ఇంచార్జ్ సుంకరి లక్ష్మణ్, మస్కా భూమయ్య, సివిల్ విభాగం సీనియర్ నాయకుడు జి తిరుపతి, గోవిందుల శ్రీనివాస్, వర్క్ షాప్ నాయకులు కన్నబోయిన రాజయ్య, బొడ్డుపెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఏలో అక్రమాలు..
## బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌కు
# ఈడీ నోటీసులు

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో అక్రమాల వ్యవహారంలో బెల్లంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే, హెచ్‌సీఏ మాజీ చీఫ్ వినోద్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి మొదటి వారంలో విచారణకు హాజరుకావాలని అందులో స్పష్టం చేసింది. హెచ్‌సీఏలో రూ.20 కోట్ల నిధుల గోల్‌మాల్ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తుచేస్తున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు అర్షద్ అయూబ్, శివలాల్ యాదవ్‌ను శుక్రవారం (ఈ నెల 29) విచారించింది. వారితోపాటు వినోద్ కూడా విచారణకు రావాల్సి ఉన్నప్పటికీ ఆయన గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఈడీ మరోసారి నోటీసులు జారీచేసింది. ఉప్పల్ స్టేడియం నిర్మాణ సమయంలో అక్రమాలు చోటుసుకున్నాయని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఉప్పల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. ఎఫ్ఎఆర్, అవినీతి నిరోధక శాఖ చార్జిషీట్ ఆధారంగా ఈ కేసును ఈడీ దర్యాప్తు చేస్తున్నది.



# శివానీ పసిడి జోరు

**- సౌత్‌జోన్ అక్వాటిక్ చాంపియన్‌షిప్**



హైదరాబాద్, ఆట ప్రతినిధి: బెంగళూరు వేదికగా జరుగుతున్న సౌత్‌జోన్ అక్వాటిక్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర యువ స్విమ్మర్ శివానీ కర్రా పసిడి పతక జోరు కనబరిచింది. శుక్రవారం జరిగిన బాలికల 100మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో బరిలోకి దిగిన శివానీ 1:12:88సెకన్ల టైమింగ్‌తో పసిడి పతకాన్ని దక్కించుకుంది. రితికా గోకుల్(కర్ణాటక), వేదశ్రీ(ఏపీ) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.అదే జోరు కనబరుస్తూ బాలికల 200 మీటర్ల మెడ్లె ఈవెంట్‌లో శివానీ 2:44:08సెకన్ల టైమింగ్‌తో మరో పసిడిని ఖాతాలో వేసుకుంది. ఇదే కేటగిరీలో పోటీకి దిగిన లాస్యశ్రీ(ఏపీ), సుమన్వి(కర్ణాటక) వరుసగా రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే బాలికల 400మీటర్ల ఫ్రీ స్టయిల్ ఈవెంట్‌లో శ్రీనిత్య 4:57:66సెకన్లతో స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఓవరాల్‌గా సౌత్‌జోన్ అక్వాటిక్ టోర్నీలో తెలంగాణ స్విమ్మర్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు.

# దీక్షిత హ్యాట్రిక్

**- సత్తాచాటుతున్న కొమరవెల్లి సిస్టర్స్**

**తెలంగాణ సెయిలింగ్ చాంపియన్‌షిప్**



**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** హుసేన్‌సాగర్ వేదికగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో యువ సెయిలర్ కొమరవెల్లి దీక్షిత అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. బాలికల జూనియర్ విభాగంలో తన చెల్లెలు కొమరవెల్లి లాహిరిని వెనుకకు నెడుతూ దీక్షిత హ్యాట్రిక్ విజయాలతో టాప్‌లోకి వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన ఈ ఇద్దరు సిస్టర్స్ ఏడు రేసుల తర్వాత 17 పాయింట్లతో సమంగా నిలిచారు.ఒక రేసు మినహాయించడంతో దీక్షిత పాయింట్ తేడాతో లాహిరిని అధిగమించించింది. శనివారం జరిగే రేసులో వీరిద్దరిలో విజేత ఎవరో తేలనుంది. పాలమూరుకు చెందిన బిందు రత్లావత్ కాంస్యాన్ని ఖాయం చేసుకుంది. బాలుర విభాగంలో వికారాబాద్‌కు చెందిన బన్నీ బొంగూరు నంబర్‌వన్‌లో ఉండగా, వినోద్ ఆ తర్వాత స్థానంలో ఉన్నాడు. శనివారం పోటీల ముగింపు కార్యక్రమం ఉంటుందని రాష్ట్ర సెయిలింగ్ అసోసియేషన్ పేర్కొంది.

# తెలంగాణకు కాంస్యం

**- జాతీయ స్కూల్ గేమ్స్ టీటీ టోర్నీ**




**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** న్యూఢిల్లీ వేదికగా జరిగిన 67వ జాతీయ స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ అండర్-17 బాలుర టీమ్ కాంస్య పతకంతో మెరిసింది. శుక్రవారం జరిగిన బాలుర టీమ్ ఈవెంట్ సెమీఫైనల్లో తెలంగాణ 1-3 తేడాతో ఢిల్లీ చేతిలో ఓటమిపాలైంది. అయితే కాంస్య పతక పోరులో తెలంగాణ టీమ్ 3-1తో హర్యానాపై గెలిచి సత్తాచాటింది. వేర్వేరు గేముల్లో మన టీమ్ తరఫున జతిన్‌దేవ్ 2-0తో రుషికేశ్‌పై, దేవాంశ్‌సింగ్ 2-1తో ధనంజయ్‌పై, జతిన్‌దేవ్ 2-0తో సార్థక్ ఆర్యపై గెలువగా, రిషబ్ 0-2తో సార్థక్ చేతిలో ఓటమిపాలయ్యాడు.

# యోధాస్ ఓటమి



**కటక్:** అల్టిమేట్ ఖోఖో సీజన్-2లో తెలుగు యోధాస్‌కు రెండో ఓటమి ఎదురైంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో యోధాస్ 24-41 తేడాతో గుజరాత్ జెయింట్స్ చేతిలో ఓటమిపాలైంది. గుజరాత్ తరఫున సాంకేత్ కదమ్ 12 పాయింట్లతో స్టార్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. సాంకేత్‌కు తోడు రాజ్యవర్ధన్, సుయాశ్, అభినందన్ పాటిల్ గుజరాత్ విజయంలో కీలకమయ్యారు.

# వైష్ణవికి రజతం

**- ఫెడరేషన్ కప్ పవర్‌లిఫ్టింగ్ టోర్నీ**



**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** ఇండోర్(మధ్యప్రదేశ్) వేదికగా జరిగిన ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ లిఫ్టర్లు వైష్ణవి, ఉదయ్‌కిరణ్ సత్తాచాటారు. శుక్రవారం జరిగిన మహిళల 84కిలోల విభాగంలో వైష్ణవి ఓవరాల్‌గా రజత పతకం దక్కించుకుంది. మరోవైపు పురుషుల 83కిలోల కేటగిరీలో ఉదయ్‌కుమార్ కాంస్య పతకం ఖాతాలో వేసుకున్నాడు.

## ఆసియా కప్ పోటీలకు భారత సైన్యమిదే..
## ఐదోసారైనా కల నిజమయ్యేనా..?

ప్రతిష్ఠాత్మక ఏఎఫ్‌సీ ఆసియా కప్ పోటీలకు భారత జట్టు సిద్ధమవుతోంది. సొంతగడ్డపై వరుస విజయాలతో జోరుమీదున్న సునీల్ ఛెత్రీ సేన ఐదోసారైనా ట్రోఫీని ముద్దాడాలనే పట్టుదలతో ఉంది. టోర్నీకి మరో 13 రోజులే ఉండడంతో హెడ్‌కోచ్ ఇగోర్ స్టిమాక్ 26మందితో కూడిన బృందాన్ని ప్రకటించాడు. ఇందులో ముగ్గురు గోల్ కీపర్లు, ఎనిమింది డిఫెండర్లు, తొమ్మిది మంది మిడ్‌ఫీల్డర్లు, ఆరుగరు ఫార్వర్డ్‌లు ఉన్నారు. అయితే.. ఈ టోర్నమెంట్ కోసం 50 మంది ప్రాపబుల్స్‌కు ఎంపిక చేసినప్పటికీ.. చివరకు 26మందికి మాత్రమే తుది బృందంలో చోటు దక్కింది.గోల్ కీపర్లు - అమరిందర్ సింగ్, గుర్‌ప్రీత్ సింగ్ సంధు, విశాల్ కైత్.డిఫెండర్లు - ఆకాశ్ మిశ్రా, లాల్‌చుంగుంగ, మెహ్తాబ్ సింగ్, నిఖిల్ పూజారి, ప్రీతమ్ కొటల్, రాహుల్ భేకె, సందేశ్ ఝింగాన్, సుభాశిష్ బోస్.మిడ్‌ఫీల్డర్లు - అనిరుధ్ థాపా, బ్రాండన్ ఫెర్నాండేస్, దీపక్ తంగ్రి, లలెంగ్మావియా రాల్టే, లిస్టన్ కొలాకో, నవొరెమ్ మహేశ్ సింగ్, సహల్ అబ్దుల్ సమద్, సురేశ్ సింగ్ వాంగ్జమ్, ఉదంతా సింగ్.ఫార్వర్డ్‌లు - ఇషాన్ పండిత, లల్లియన్జులా, ఛాంగ్టే, మన్వీర్ సింగ్, రాహుల్ కన్నోలి ప్రవీణ్, సునీల్ ఛెత్రీ, విక్రమ్ ప్రతాప్ సింగ్.జనవరి 13న దోహాలో ఆసియా కప్ టోర్నీ షురూ కానుంది. గ్రూప్ బిలో ఉన్న భారత్ తొలిపోరులో బలమైన ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది. అనంతరం జనవరి 18న ఉజ్జెకిస్థాన్‌తో, 23వ తేదీన సిరియాతో ఛెత్రీ సేన అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టోర్నీలో ఒక్కసారి మాత్రమే ఫైనల్ చేరిన భారత్ రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అయితే.. ఈ సారి సొంతగడ్డపై అద్భుత విజయాలతో టాప్ 100కు చేరువైన టీమిండియా గట్టి పోటీ ఇవ్వాలనే కసితో ఉంది.




## రేప్ కేసులో దోషిగా తేలిన నేపాల్ క్రికెటర్.. 10 ఏళ్లు జైలుశిక్ష పడే ఛాన్స్



**ఖాట్మాండు:** నేపాల్‌కు చెందిన ఫేమస్ క్రికెటర్ సందీప్ లామిచానే.. అత్యాచార కేసులో దోషిగా తేలాడు. టీనేజ్ అమ్మాయిని రేప్ చేసినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో అతనికి పదేళ్ల జైలుశిక్ష పడే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసులో తీర్పును జనవరి 10వ తేదీన వెలువరించనున్నారు. 23 ఏళ్ల సందీప్ నేపాల్‌లో మేటి క్రికెటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనేక టీ20 టోర్నీల్లో అతను ఆడాడు. ఇక రేప్ కేసు నమోదు కావడంతో అతన్ని గత ఏడాది నేపాల్ కెప్టెన్సీ నుంచి తప్పించారు. అరెస్టు వారెంట్ జారీ చేసి అతన్ని కస్టడీలోకి తీసుకున్నారు. ఇటీవల అతన్ని బెయిల్‌పై రిలీజ్ చేశారు. కానీ ఆ కేసులో లమి చానేకు పదేళ్ల శిక్ష పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అత్యున్నత కోర్టులో దీనిపై అప్పీల్ చేయనున్నట్లు చెప్పాడు. నేపాల్ కోర్టు విచారణ పట్ల లాయర్ సబితా భండారి బరాల్ అసంతృప్తి వ్యక్తం చేశాడు.

## దక్షిణాఫ్రికాకు ఊహించని షాక్..
## రెండో టెస్టుకు యువ పేసర్ దూరం



సొంతగడ్డపై తొలి టెస్టులో భారీ విజయం సాధించిన దక్షిణాఫ్రికా సిరీస్‌పై కన్నేసింది. జనవరి 3వ తేదీనకేప్‌టౌన్‌లో జరిగే మ్యాచ్‌కు ముందు సఫారీ జట్టుకు పెద్ద షాక్ తగిలింది. యువ పేసర్ గెరాల్డ్ కొయెట్జీ నిర్ణయాత్మక టెస్టుకు దూరం అయ్యాడు. గాయం కారణంగా అతడు సిరీస్ డిసైడర్‌లో ఆడడం లేదు. తొలి టెస్టులో ఆడుతుండగా కొయెట్జీ గజ్జల భాగంలో వాపు వచ్చింది. దాంతో, అతడు రెండో ఇన్నింగ్స్‌లో 5 ఓవర్లు వేశాడంతే.మ్యాచ్ అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించాక 23 ఏండ్ల పేసర్‌కు విశ్రాంతి ఇవ్వాలని మేనేజ్‌మెంట్ భావించింది. అయితే.. కొయెట్జీ స్థానంలో సఫారీ సెలెక్టర్లు ఎవరిని తీసుకుంటారు? అనేది తెలియాల్సి ఉంది. లుంగి ఎంగిడి, వియాన్ మల్డర్ లేదా కేశవ్ మహరాజ్‌లలో ఒకరిని జట్టులోకి తీసుకునే చాన్స్ ఉంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నాగార్జున దంపతులు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాలీవుడ్ సినీ హీరో అక్కినేని నాగార్జున, అమల దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి చేరుకున్న నాగార్జున దంపతులు రేవంత్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సామజిక మాద్యమాలలో వైరల్ అవుతున్నాయి.రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత నాగార్జున దంపతులు ఆయనను కలవడం ఇదే మొదటిసారి. మరోవైపు రేవంత్ సీఎం అయిన అనంతరం పలువురు టాలీవుడ్ సినీ ప్రముఖులు రేవంత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## చెన్నై వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన దళపతి విజయ్




కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తమిళనాడు చెన్నైలోని వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించాడు. డిసెంబర్ 17,18 తేదీల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని చెన్నై, నెల్లై, తూత్తుకుడి, తెన్‌కాసి, కన్యాకుమారి తదితర ప్రాంతాలు వరదల్లో మునిగిపోయిన విషయం తెలిసిందే. దీంతో ప్రజల జీవనోపాధిపై ప్రభావం పడింది. వరద నీటిలో ఎంతో మంది పేద ప్రజల గృహాలు కొట్టుకుపోయాయి, ఎంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. వేలాది మంది అన్నం, నీళ్లు లేక ఇబ్బంది పడుతూ ఉన్నారు. అయితే ఈ వరదల్లో నష్టపోయిన ప్రజలకు హీరో విజయ్ నేడు ఆర్థిక సహాయం అందించారు. నిత్యవసర సరుకులైన బియ్యం, కూరగాయలు, దుప్పటి విజయ్ తన చేతుల మీదుగా పేద ప్రజలకు అందించాడు. అలాగే వరదల కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి రూ. 10000 నుంచి రూ. 15000 వరకు ఆర్థిక సహాయం ఇచ్చినట్లు సమాచారం. కాగా.. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ప్రభాస్ 'కల్కి' సినిమాలో వాడే స్పెషల్ గన్స్ చూశారా.!




సలార్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా ఈ మూవీ నుంచి కొత్త అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్ స్క్రాచ్ ఎపిసోడ్ -3 : గన్స్ రీ-ఇమాజినింగ్ అంటూ ఈ ఒక వీడియో విడుదల చేయగా.. ఈ వీడియోలో కల్కి సినిమాలో వాడే గన్స్ ఎలా రూపొందించారు అనేది చూపించారు. 97 సెకన్లు ఉన్న ఈ వీడియో మొదటి నుంచి చివరివరకు ఫన్నీగా సాగింది. అంతకుముందు ఈ సినిమాకు సంబంధించి సినిమాలో వాడే వాహనాల టైర్‌ల గురించి కూడా ఒక వీడియో వదిలిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ మూవీ ట్రైలర్‌ను ఏప్రిల్ 1న విడుదల చేయనునట్లు ప్రకటించాడు.ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్లు దీపికా పదుకొనే , దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, లజెండరీ యాక్టర్ కమల్ హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మేకర్స్ లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూనిఫార్మ్‌డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో క్యూరియాసిటీని అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ సుమారు 500 కోట్లకుపైగా బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నాడు.

## తెలుగు సినిమాకు మళ్లీ నంది పురస్కారాలు



ప్రతిష్ఠాత్మకమైన నంది అవార్డుల పురస్కారాలను మళ్ళీ పునరుద్ధరిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. వచ్చే ఉగాదినాటికి అవార్డుల ప్రదానోత్సవం జరిగేలా చూస్తామన్నారు. పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా నంది అవార్డులు ఇస్తామని మంత్రి చెప్పారు. సీనియర్ నటుడు మురళీ మోహన్ 50 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పురస్కరించుకుని జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మురళీ మోహన్ విజ్ఞప్తి మేరకు నంది పురస్కారాల విషయమై సినీ పెద్దలను త్వరలోనే ఆహ్వానిస్తానని, అందరం కలసివెళ్లి ముఖ్యమంత్రితో చర్చిద్దామని సూచించారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొంతకాలంగా సినిమాలకు నంది అవార్డుల ప్రదానం జరగడం లేదు. చివరిసారిగా 2017లో నంది అవార్డుల ప్రదానం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో అర్హులైన కళాకారులకు నంది అవార్డులు ఇస్తామని ఏపి ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి ఇటీవల ప్రకటించారు.

## జయప్రద కనిపించుటం లేదు..!



అలనాటి మేటి నటి జయప్రద కనిపించడం లేదు. పోలీసులు ఆమెకోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నిజమే కానీ అసలు సంగతి ఏమిటంటే లోక్ సభ ఎన్నికల సమయంలో నిబంధనలను అతిక్రమించారంటూ ఆమెపై కేసు దాఖలైంది. ఈ కేసులో రాంపూర్ కోర్టు జయప్రదపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అయితే పలు దఫాలుగా జయప్రద విచారణకు గైర్హాజరవుతున్నారు. దీనిపై సీరియస్ అయిన కోర్టు జయప్రదకు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది.డిసెంబర్ లో జరిగే విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించింది. అయినా ఆమె లెక్కచేయకపోవడంతో, కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ జయప్రదను జనవరి 10న హాజరు పరచాల్సిందిగా పోలీసులను ఆదేశించింది. అయితే ఆమె ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులు ఒక ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేశారు. ఇంత జరుగుతున్నా జయప్రద తానెక్కడ ఉన్నదీ వెల్లడించకపోవడం గమనార్హం.

## 'హనుమాన్' ప్రీ రిలీజ్ ఈవెంట్.. చీఫ్ గెస్ట్‌గా రెబల్‌స్టార్ ప్రభాస్.?





టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'హనుమాన్'. భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమా రానుంది. ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాయి.ఇదిలావుంటే.. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్ వేదికగా ఈ ప్రీ రిలీజ్ వేడుక ప్లాన్ చేస్తుండగా.. ఇన్‌సైడ్ రిపోర్ట్స్ ప్రకారం ఈ వేడుకకు టాలీవుడ్ స్టార్ హీరో రెబల్? స్టార్ ప్రభాస్? గెస్ట్‌గా రానున్నాడట. దీనిపై చిత్ర యూనిట్ త్వరలోనే అధికారిక ప్రకటన ఇవ్వనుంది.మరోవైపు ఈ సినిమా తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. జనవరి 12 ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతుంది హనుమాన్. హను-మాన్ తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ విడుదల కానుంది.

## ఓటిటిలో సంక్రాంతికే సలార్



డార్లింగ్ ప్రభాస్ మూవీ సలార్ బాక్సాఫీసు రికార్డులన్నింటినీ బద్దలు కొడుతూ దూసుకుపోతోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ వసూళ్లు 500 కోట్ల రూపాయలు దాటేశాయి. సలార్‌ని ఇంట్లో కూర్చుని చూడాలనుకునే వారందరికీ ఒక శుభవార్త. ఓటీటీలో సలార్ పార్ట్ 1: సీజ్ ఫైర్ డేట్ కన్ఫామ్ అయిపోయింది. సలార్ ఓటీటీ హక్కుల్ని నెట్ ఫ్లిక్స్ భారీ మొత్తం వెచ్చించి కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి రెండోవారంలో సలార్ ఓటిటిలోకి వస్తుందని మొదట్లో భావించినా, ఇప్పుడు డేట్ మారింది. నెట్ ఫ్లిక్స్ సలార్ ను సంక్రాంతికే స్ట్రీమ్ చేస్తోంది. తాజా సమాచారాన్నిబట్టి జనవరి 12నుంచి నెట్ ఫ్లిక్స్ లో సలార్ స్ట్రీమింగ్ మొదలవుతుంది.

## 'గుంటూరు కారం'.. 'కుర్చీ మడతపెట్టి' ఫుల్ సాంగ్ రిలీజ్




సూపర్ స్టార్ మహేష్ బాబు, శ్రీలీలా ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం గుంటూరు కారం. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమాలోని 'కుర్చీ మడతపెట్టి' అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే.తాజాగా ఈ పాటకు సంబంధించిన ఫుల్ లిరికల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా.. తమన్ సంగీతం సమకుర్చాడు. ఈ సాంగ్ చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది.ఈ చిత్రాన్ని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్ రాధాకృష్ణ (చినబాబు) తెరకెక్కిస్తుండగా.. ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సంగీతం అందిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన గుంటూరు కారం మాస్ స్ట్రైక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. అతడు, ఖలేజా చిత్రాల తర్వాత మహేశ్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో గుంటూరు కారంపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## 'బింబిసార'ను టచ్ చేయలేకపోయిన కల్యాణ్‌రామ్.. 'డెవిల్' ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంతంటే.?




టాలీవుడ్ నటుడు నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా రివ్యూ చూసుకుంటే.. డెవిల్ ఒక స్పై థ్రిల్లర్ అని చెబుతున్నారు అభిమానులు. ముఖ్యంగా డెవిల్ పాత్రని తనదైన శైలిలో కళ్యాణ్ రామ్ చేశాడని.. బ్రిటిష్ నాటి సీక్రెట్ ఏజెంట్‌గా మెప్పించాడని చెబుతున్నారు. అయితే పాజిటివ్ టాక్‌తో మొదలైన ఈ సినిమా తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించింది.ఈ సినిమా ఫస్ట్ డే కలెక్షన్లు చూసుకుంటే.. తొలిరోజు వరల్డ్ వైడ్‌గా రూ.4.92 కోట్ల వసూళ్లను రాబట్టింది.కల్యాణ్‌రామ్ గత సినిమా బింబిసార తొలిరోజు రూ.9 కోట్ల వరకు వసూళ్లను సొంతం చేసుకోగా.. ఆ సినిమా దరిదాపుల్లోకి కూడా డెవిల్ నిలవకపోవడం విశేషం. ఇక సలార్ లాంటి మాస్ మసాలా మూవీకి జనాలు ఎక్కువగా వెళుతుండడంతో ఆ సినిమా కలెక్షన్లు డెవిల్ సినిమా డే 1 కలెక్షన్స్ పై ఇంపాక్ట్ చూపించాయి. రానున్న రెండు రోజులు వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని చిత్రబృందం అలోచిస్తుంది.


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written